తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం
3 సెప్టెంబరు 2026
పేజీలు : 08

## గాంధీజయంతి గ్రామసభ సాక్షిగా
# అవినీతి బట్ట బయలు



### జనంసాక్షి ప్రచురించింది అక్షర సత్యలే

- నేను సర్పంచ్‌ను, దాతలు వేసిన బోర్లకు, జిపి బిల్లులు లేపింది వాస్తవామే
- గ్రామ సభలో ఒప్పుకున్న గ్రామ సర్పంచ్
- నిలదీసిన పాలక వర్గం...గ్రామస్థులు
- గ్రామ సభ సాక్షిగా బయట పడ్డ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి అవినీతి బాగోతం
- పర్మిషన్ ఉన్న ఇంటికే, పర్మిషన్ కోసం అంటూ డబ్బులు డిమాండ్
- 26వేల రుపాయలు గూగుల్ పే, చేయించుకున్న పంచాయతీ కార్యదర్శి

*అవును నేను గ్రామ సర్పంచ్‌ను, గ్రామంలోని దేవాలయంతో పాటు మరో దగ్గర దాతలు వేసిన బోర్లకు జిపి బిల్లులు లేపింది వాస్తవమే నేను గ్రామ సర్పంచ్ ను బిల్లులు లేపుకోవద్దా అంటూ గ్రామ సభ సాక్షిగా ఆ గ్రామ సర్పంచ్ ఒప్పుకున్న పచ్చి నిజాలు ఇవి ఇక పంచాయతీ కార్యదర్శి గతంలో ఉన్న ఇంటి నంబర్ కు మరో సారి అనుమతి కోసం అంటూ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి వద్ద నుండి26 వేల రూపాయలు గూగుల్ పే ,చేయించుకున్న పచ్చి నిజాలను శుక్రవారం నాడు పాలక వర్గంతో పాటు గ్రామస్థులు గాంధజి జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి ఘన నివాళులు అర్పించి గ్రామ సభలో నిలదీశారు,ఇవే నిప్పులాంటి నిజాలను రెండు రోజుల ముందే జనంసాక్షి వరుస కథనాలు ప్రచురించింది దాతలు వేసిన బోర్లకు బిల్లులు లేపిన గ్రామ సర్పంచ్ ఇంటి నిర్మాణం కోసం అవినీతికి పాల్పడ్డ పంచాయతీ కార్యదర్శి అవినీతిని బట్టబయలు చేసింది ఈ కథనాలు ప్రచురించిన రెండు రోజులకే గ్రామసభ సాక్షిగా గ్రామ సర్పంచ్ దాతలు వేసిన బోర్లకు జిపి బిల్లులు లేపింది వాస్తవమే అని ఒప్పుకున్నారు దీంతో పాలకవర్గం గ్రామ సభ సాక్షిగా నిలదీసింది దీనికి సమాధానం చెప్పలేక గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి నీళ్లు నమ్మిలరు మరోసారి జనంసాక్షి నిప్పులాంటి నిజాలను వెలుగులోకి తెచ్చింది..*




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి: (జనంసాక్షి) :**

రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదర్ గూడ మండలంలోని పిర్జాపూర్ గ్రామ పంచాయతిలో గ్రామ సర్పంచ్ కొమ్ము ఎర్ర నర్సింలు కార్యదర్శి బి.అర్జున్ కుమార్ ల, అవినితి బట్టబయలైంది గ్రామ సర్పంచ్ దాతలు వేసిన బోర్లకు బిల్లులు లేపితే పంచాయతీ కార్యదర్శి అర్జున్ కుమార్ ఓ ఇంటి నిర్మాణం కోసం ఏకంగా26 వేల రూపాయలు గూగుల్ పే ద్వారా అనుమానం రాకుండా చౌదర్ గూడా ఎంపీడీవో కార్యాలయంలో పనిచేసే ఆపరేటర్ వడ్డెగారి వెంకటయ్యకు 26వేల రూపాయలు గూగుల్ పే చేశారు గ్రామ సర్పంచ్, పంచాయతి కార్యదర్శి ఇద్దరు కలిసి,8నెలల నుంచి గ్రామంలో మిగితా 2లో

## పట్టభద్రులు రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతుగా ఉండాలి

- పట్టభద్రులు అందరూ విధిగా ఓటు నమోదు చేసుకోవాలి
- ఓటు నమోదు నవంబర్ 6 చివరి తేదీ
- సర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కరణం పురుషోత్తం రావు




లోపలి పేజీలో

## ఎకరానికి 50 వేల చొప్పున పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలి

- వికారాబాద్ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మదనపల్లి సుదర్శన్




## సుక్కమ్మ బస్తీలో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

2

## సత్యం, అహింసతో స్వాతంత్ర్య సాధనలో గాంధీజీ పాత్ర: తలసాని



గాంధీ జయంతి సందర్భంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు

అమీర్పేట్ : హింసకు తావులేకుండా శాంతి మార్గంలో పోరాడి బ్రిటిష్ సామ్రాజ్యాన్ని దేశం నుంచి తరిమికొట్టిన మహాత్మా గాంధీ జీవితం అందరికీ ఆదర్శప్రాయమని మాజీ మంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా శుక్రవారం సికింద్రాబాద్ ఎంజీ రోడ్డులోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు గాంధీజీ సత్యం, అహింస అనే ఆయుధాలను ఎంచుకున్నారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలైన సత్యం, అహింస, శాంతి మార్గాలను జీవితంలో పాటించడమే గాంధీజీకి అందించే నిజమైన నివాళి అని అన్నారు. అనంతరం గాంధీ ఆస్పత్రి వద్ద నిర్వహించిన గాంధీ జయంతి కార్యక్రమంలోనూ తలసాని శ్రీనివాస్ యాదవ్ పాల్గొని గాంధీ విగ్రహానికి పూలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం రోగులు, వారి సహాయకులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో కవాడిగూడ సర్కిల్ డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ పుష్పలత, హార్టికల్చర్ అధికారి రాజిరెడ్డి, మాజీ కార్పొరేటర్లు అత్తిలి మల్లికార్జున్ గౌడ్, అత్తిలి అరుణ గౌడ్, టి.మహేశ్వరి, కిరణ్మయి, కుర్మ హేమలత, డివిజన్ అధ్యక్షులు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, ఆకుల హరికృష్ణ, బీఆర్ఎస్ పద్మారావునగర్ డివిజన్ ఇన్‌చార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్‌పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు తలసాని స్కైలాబ్ యాదవ్, తలసాని ధర్మేందర్ యాదవ్, కిషోర్, ఆంజనేయులు, నార్ల దీపక్ గుప్తా, గణేష్, సతీష్, శేఖర్, ఆరీఫ్, ప్రేమ్, చంద్రప్రకాష్, జయరాజ్, అబ్బాస్, రాజు, విఠల్, అడ్డు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి

- కేంద్రం మీడియా చట్టాన్ని తీసుకురావాలి
- రాష్ట్రం ఇండ్ల స్థలాలు హెల్త్ కార్డుల సమస్యను పరిష్కరించాలి :
- టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి డిమాండ్

లోపలి పేజీలో



# ప్రజల గోస విన్నారు నివాసాలు కల్పించారు.. గుండెల్లో నిలిచారు

కుత్బుల్లాపూర్ అక్టోబర్ 2( జనం సాక్షి) : సొంతింటి కలను సాకారం చేసి నేటికీ మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బాచుపల్లి 2 బిహెచ్ కె డబుల్ బెడ్ రూమ్ ఓనర్స్ లబ్ధిదారులు జరుపుకున్న వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసిన బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్. బాచుపల్లి 2 బిహెచ్కె డబుల్ బెడ్ రూమ్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం కేక్ ను కట్ చేసి నాటి గురుతులను జ్ఞప్తికి తెచ్చుకుంటూ నిర్వహించిన కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కేక్ ను కట్ చేసి 2 బిహెచ్కె లబ్ధిదారులకు పంచిపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన పదేళ్లలోపే అభివృద్ధి, సంక్షేమమనే జోడెడ్లను ఏకకాలంలో విజయవంతంగా నడిపించి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథాన నిలిపిన మహానేత కెసిఆర్ ని అన్నారు. పేదోళ్ల గోసను విని వారికి గూడును కల్పించి ఆత్మగౌరవంగా బ్రతికేలా సొంతింటి కలను నెరవేర్చిన నాయకుడు కెసిఆర్ గారు మళ్లీ



ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో అభివృద్ధి గాడిన పడుతుందన్నారు. రాష్ట్రం తిరిగి అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మద్దెల సత్యనారాయణ, జయరాజు, మోహన్, దుర్గాప్రసాద్, మల్లేష్, నరసింహ గౌడ్, లక్ష్మణ్, శ్రీకాంత్, బద్రీనాథ్, రామారావు, శివ, నరసింహులు, రాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి

కాప్రా, అక్టోబర్ 2 (జనం సాక్షి) : జాతీయ మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని, ఆ కమిషన్ సిఫార్సుల మేరకు కేంద్ర ప్రభుత్వం కొత్త మీడియా చట్టాన్ని తీసుకొచ్చి జర్నలిస్టులు, మీడియా సంస్థల సమస్యలు పరిష్కరించాలని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోతె వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ పిలుపు మేరకు అక్టోబర్ 2న జర్నలిస్టుల డిమాండ్స్ డే ను పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా కార్యదర్శి డి వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలో జర్నలిస్టులు ర్యాలీ చేపట్టిన అనంతరం గాంధీ విగ్రహానికి జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి మోతె వెంకటరెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు టి మల్లయ్యలు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా పనిచేస్తున్న జర్నలిస్టులు మరియు మీడియా సంస్థల భద్రత కోసం ప్రత్యేక కేంద్ర చట్టాన్ని రూపొందించాలన్నారు. అందుకోసం కేంద్రం మీడియా రంగంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా నూతన చట్టం రూపొందించేందుకు తగు సిఫార్సుల కోసం జాతీయ స్థాయిలో మీడియా కమిషన్ను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.

1955 మరియు 1958 సంవత్సరాల చట్టాల ద్వారా గతంలో జర్నలిస్టులకు కల్పించబడిన ప్రత్యేక రక్షణలను తక్షణమే పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. మీడియా ఉద్యోగుల కోసం కొత్త వేతన బోర్డును ఏర్పాటు చేయాలి కోరారు. టియుడబ్ల్యూజే మేడ్చల్ జిల్లా కార్యదర్శి దొంతుల వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం కొలువుదీరి మూడు సంవత్సరాలు కావస్తున్న జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు. జర్నలిస్టుల ఇండ్లు, ఇండ్ల స్థలాల, ఆరోగ్య భద్రత



కార్డుల సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రాష్ట్రంలోని జర్నలిస్టులందరికీ ఆరోగ్య సంరక్షణ సదుపా యాలను తక్షణమే పునరుద్ధరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే కాప్రా ప్రెస్ క్లబ్, మేడిపల్లి ప్రెస్ క్లబ్, ఉప్పల్ ప్రెస్ క్లబ్, పోచారం ప్రెస్ క్లబ్, కీసర ప్రెస్ క్లబ్, ఘట్కేసర్ ప్రెస్ క్లబ్, ఉప్పల్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్టర్, అల్వాల్ ప్రెస్ క్లబ్ల ప్రతినిధులు, జవహర్‌నగర్, మల్కాజిగిరి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జర్నలిస్టుల నిరసనకు మద్దతు పలికి ర్యాలీలో పాల్గొన్న వారిలో ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ (ఏఐవైఎఫ్) నాయకులు కే ధర్మేంద్ర, టి సత్యప్రసాద్ లు ఉన్నారు.

# పట్టభద్రులు రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతుగా ఉండాలి

తాండూరు అక్టోబర్ 2(జనంసాక్షి) : హైదరాబాద్-మహబూబ్‌నగర్-రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా తాండూరు నియోజకవర్గ పరిధిలోని అర్హులైన పట్టభద్రులు ప్రతి ఒక్కరూ విధిగా ఓటు నమోదు చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ సర్ కన్వీనర్ కరణం పురుషోత్తం రావు పిలుపునిచ్చారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి మూడు సంవత్సరాలు పూర్తయిన ప్రతి అర్హత కలిగిన పట్టభద్రుడు ఫాం నెంబర్ 18 లో ద్వారా ఆన్ లైన్ లో లేదా సంబంధించిన తహసీల్దార్ కార్యాలయంలో ఓటు నమోదు చేసుకోవాలని,ఓటు నమోదుకు డీగ్రీ సర్టిఫికెట్ సమానమైన విద్యార్హత గల సర్టిఫికెట్, ఆధార్, ఓటర్ ఐడి, పోటో, గజిటెడ్ ఆఫీసర్ ధృవీకరణ పత్రం విధిగా జత చేసి తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాదాపు 60 వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ చేపట్టడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ఉద్యోగులకు, పెన్షనర్లకు రెండు డీఏలు మంజూరు చేసేందుకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలపడం సంతోషకరమైన విషయమన్నారు.అదేవిధంగా తాండూర్ నియోజకవర్గంలో నిరుద్యోగ యువత కోసం ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించి పలువురు పట్టభద్రులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందన్నారు. ప్రస్తుతం కూడా పట్టభద్రులు, నిరుద్యోగ యువత కోసం ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పట్టభద్రులు, ఉద్యోగులు, నిరుద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందని, అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఓటు నమోదు చేసుకుని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని కరణం పురుషోత్తం రావు కోరారు.అదే విధంగా గతంలో ఓటు ఉన్న పట్టభద్రులు తిరిగి తప్పకుండ ఓటు నమెదు చేసుకోవాలని తెలిపారు.

# ఎకరానికి 50 వేల చొప్పున పరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలి

- వికారాబాద్ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలి
- తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మదనపల్లి సుదర్శన్

మర్పల్లి అక్టోబర్ 02 (జనంసాక్షి) : ఎకరానికి 50వేల చొప్పున నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మదనపల్లి సుదర్శన్, కార్యదర్శి ఆర్ మహిపాల్ అన్నారు. శుక్రవారం మర్పల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎల్ ని నో కారణంగా పంటలు ఎండిపోతున్నాయని, ఎండిపోయిన పంటలు గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఎకరానికి 50వేల చొప్పున నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని అన్నారు. వికారాబాద్ జిల్లా ఎల్ ని నో కారణంగా వందలాది ఎకరాల పత్తి, మక్కా, జొన్న, కంది, తదితరులు పంటలు మధ్య లోనే పూర్తిగా ఎండిపోయానని, రైతులు పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. రైతులు పెట్టుబడి కోసం బ్యాంకుల్లో, ఇతర ప్రైవేట్ వ్యాపారస్తుల దగ్గర తీసుకున్న అప్పులకు వడ్డీలు కట్టక ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు. దీనికి తోడు రైతులకు ఎరువుల యాప్ తీసుకువచ్చి మరింత ఇబ్బందుల్లో పడేసారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికారాబాద్ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులకు నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. వికారాబాద్ జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించని యెడల రైతులతో కలిసి కేంద్రం జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ప్రభుత్వానికి వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ మహిపాల్, సతీష్ కుమార్, నర్సింలు, లక్ష్మయ్య, నాగేష్, ఆనందం పాల్గొన్నారు

# సుక్కమ్మ బస్తీలో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

జవహర్‌నగర్, అక్టోబర్ 2 (జనంసాక్షి): జవహర్‌నగర్ డివిజన్ పరిధిలోని సుక్కమ్మ బస్తీలో రూ.20 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు గురువారం శ్రీకారం చుట్టారు. జవహర్‌నగర్ మాజీ మేయర్, జవహర్‌నగర్ డివిజన్ అధ్యక్షులు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా శాంతి కోటేష్ గౌడ్ మాట్లాడుతూ కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రోడ్లు, డ్రైనేజీ తదితర అభివృద్ధి పనులను చేపట్టేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ సంగారెడ్డి మనోహర్ రెడ్డి, చింతల శ్రీనివాస్, వీర్ల భుజంగం, గజ్వెల్ శంకర్, కాలేషా, రాజు యాదవ్, సత్యం, వంశరాజ్ తదితరులతో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గాంధీజయంతి గ్రామసభ సాక్షిగా అవినీతి బట్ట బయలు

నిప్పులాంటి నిజాలు ప్రచురించిన జనంసాక్షి :

ప్రభుత్వం నుండి వచ్చే నిధులను దుర్వినియోగం చేశారు 8వ వార్డు మంగ్యానాయక్ తండాలో త్రాగునీటి సౌకర్యార్థం కొరకు గత రెండు సంవత్సరాల క్రితం 2024లో దాతల సహకారంతో రెండు మంచినీటి బోర్లను డ్రిల్ చేశారు అందులో పంపు మోటార్లను ప్రభుత్వం నుంచి ఎన్నికల ముందు స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ఎస్డీఎఫ్ గ్రాంట్ నుంచి పంపు మోటార్లను స్థానిక ఎమ్మెల్యే ద్వారా మంజూరు కాబడింది, ప్రస్తుతం రెండు బోర్లు పుష్కలంగా నీరు అందిస్తున్నాయి దానికి ప్రస్తుత సర్పంచ్ కొమ్ము నర్సింలు మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.అర్జున్ కుమార్ లు కలిసి గ్రామపంచాయతీ సభ్యులకు గానీ, గ్రామ ప్రజలకు గాని,ఎలాంటి చర్చలకు తావు ఇవ్వకుండా దొంగతనంగా దాతలు వేయించిన బోరుపై గ్రామపంచాయతీ నిధుల నుండి 94927/- రూపాయలను సర్పంచ్ తన సొంత మేనల్లుడైన బాలరాజు అకౌంట్ కు డ్రా చేశారు ఇది ఇలా ఉంటే గ్రామంలోని దేవాలయం దగ్గర ఎన్నికల సందర్భంగా దాతల సహకారంతో, మరియు దేవాలయం డబ్బులతో వేసిన బోరు బిల్లులు కూడా గ్రామ పంచాయతీ నిధుల నుండి డ్రా,చేశారు,గ్రామపంచాయతిలో పాలక వర్గం ఏర్పడిన నాటినుండి డ్రింకింగ్ వాటర్ మరియు శానిటైజేషన్, ట్రాక్టర్,డీజిల్, బిల్లుల పేరుతో ఇష్టానుసారంగా బిల్లులు డ్రా చేశారు వాటికి గ్రామ పంచాయితీ సభ్యులకు పాలకవర్గానికి ఉప సర్పంచ్ కు కూడా ఎలాంటి సమాచారం లేకుండానే డ్రా చేశారు.

గ్రామ పంచాయతీ 8వ వార్డులో ఉన్న ఓబోరు మోటర్ ను చూయించి దొంగ బిల్లు రికార్డు చేసుకొని 94927/- రూపాయలు తేదీ 15.07.2026 నాడు ఇతర ఫోటోలు జోడించి పంచాయతీ నిధులనుండి బిల్లులు డ్రా చేశారు తేదీ 05.02.2026 నాడు శానిటైజేషన్ వాటర్ సప్లై, శానిటైజేషన్ డ్రింకింగ్ వాటర్, శానిటైజేషన్ ట్రాక్టర్ బిల్లు పేరుతో గ్రామానికి సంబంధంలేని పాత తేదీలో ఉన్న పంపు మోటర్ ఫోటోలు చూపెట్టి ఒకే రోజు 170635/- రూపాయలను గ్రామపంచాయతీ నిధులనుండి డ్రా చేశారు ఈ విషయంపై అడిగితే స్పెషల్ ఆఫీసర్ పాలనలో మోటర్లు కాలిపోయి ఉండే అనే సమాధానం ఇస్తున్నారు

తేదీ 30.05.2026 నాడు పిడబ్ల్యూఎస్ మెయింటెనెన్స్ కొరకై మిషన్ భగీరథ ట్యాంక్ టెస్టింగ్ కిట్స్ అని 28850/- రూపాయలను గ్రామపంచాయతీ నిధుల నుండి డ్రా చేశారు తేదీ 13.03.2026 నాడు 41700/-రూపాయలను గ్రామపంచాయతీ వీధిదీపాల కొరకు వినియోగించారు దీనితో పాటు పారిశుద్ధ కార్మికుల బిల్లులు డ్రా చేశారు తేదీ 07.05.2026 నాడు 46350/-రూపాయలను ట్రాక్టర్ డీజిల్ మరియు పారిశుద్ధం పేరుతో బిల్లులు డ్రా చేశారు ఇలా ట్రాక్టర్ బిల్లులు, పారిశుద్ధ్యం పేరుమీద మళ్ళీ మళ్ళీ బిల్లులు లేపారు వాటికి తేదీలు 07.05.2026 మరియు 30.05.2026 ఇలా ఒకే నెలలో రెండుసార్లు ట్రాక్టర్ డీజిల్ మెయింటెనెన్స్ పేరుతో గ్రామపంచాయతీలో ఉన్న నిధుల నుండి వారి సొంత అవసరాలకు కోసం బిల్లులు డ్రా చేశారు అదేవిధంగా తేదీ 27.06.2026 నాడు 24020/- రూపాయలను ట్రాక్టర్ మరియు ట్రాలీ మైంటైనెన్స్, డీజిల్ బిల్లుల పేరుతో డ్రా చేశారు

అదేవిధంగా గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి కేవలం సర్పంచ్ కె వత్తాసు పలుకుతూ ఉపసర్పంచ్ వార్డు సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా తన ఇష్టరీతిన గ్రామంలో జరిగే ఏకార్యక్రమాలకు కూడా ఆహ్వానం ఇవ్వకుండ ప్రభుత్వం నిర్వహించే అధికారిక కార్యక్రమాలకు కూడా ప్రోటోకాల్ పాటించకుండా ఉల్లంగిస్తూ గ్రామపంచాయతీ మీటింగ్ లకు,గాని,గ్రామసభ సమావేశాలకు గాని సమాచారం ఇవ్వకుండ గ్రామపంచాయతీ అభివృద్ధి కార్యక్రమాలకు జీపీ బిల్డింగ్ భూమి పూజలకు మహిళా సమాఖ్య బిల్డింగ్ కార్యక్రమాలకు ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులకు ఆహ్వానం లేకుండానే కార్యక్రమాలు జరిపిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు

గ్రామపంచాయతీలో నూతన ఇంటి నిర్మాణాలు కోసం వేల రూపాయలు అవినీతికి పాల్పడుతున్నారు గ్రామపంచాయతీ కార్యదర్శి అర్జున్ కుమార్ గ్రామానికి చెందిన కళ్యాణ లక్ష్మీ చెక్కుల కోసం వివాహ సర్టిఫికెట్లకై లంచాలు, మరణ ధ్రువీకరణ పత్రాలకై కూడా లంచాలు అడుగుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి..

గ్రామ సర్పంచ్ ఎర్రకొమ్ము నరసింహులు పదవి బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ కుల భేదలు సృష్టిస్తూ వర్గాలను ప్రోత్సహిస్తూ గొడవలు సృష్టించే విధంగా ప్రయత్నిస్తున్నాడని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు..

# సంక్షేమం ప్రతి గడపకు.. అభివృద్ధి ప్రతి కాలనీకి

- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు స్వప్న విజయరెడ్డి
- చీర్యాలలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం
- ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు



**కీసర, అక్టోబర్ 02 (జనంసాక్షి) :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి లబ్ధిదారుడికీ చేరేలా బీఎల్ఏలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలని కీసర డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామిడి స్వప్న విజయరెడ్డి సూచించారు. చీర్యాల గ్రామంలో ఆమె ఆధ్వర్యంలో శుక్రవారం పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతంతో పాటు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.

చీర్యాల గ్రామంలోని పలు సమస్యలను గ్రామస్తులు నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీతో పాటు నూతనంగా ఏర్పాటైన కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని కోరారు. దీనిపై డివిజన్ కమిటీ వెంటనే స్పందించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చింది. పార్టీ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా నిర్వహిస్తూ, కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని స్వప్న విజయరెడ్డి సూచించారు. ఈ సమావేశంలో డిసిసి కార్యదర్శి బక్కని నర్సింగ్ రావు, కీసర మండలం మాజీ అధ్యక్షుడు కోళ్ల కృష్ణ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శివలింగాల శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వేణు, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు పిన్నింటి కృష్ణారెడ్డి, డివిజన్ కమిటీ జనరల్ సెక్రటరీలు లక్ష్మణ్ శర్మ, రామిడి శ్రీనివాస్ రెడ్డి, వైస్ మంకీరాజు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు కోళ్ల లక్ష్మణ్ యాదవ్ గ బిఎల్ఎలు, సీనియర్ నాయకులు కోల నరసింహా యాదవ్, ఏలూరి శ్రీనివాస్ ముదిరాజ్, నల్ల మధుసూదన్ రెడ్డి, మచ్చని జంగయ్య యాదవ్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యంలో ఫార్మసిస్టుల పాత్ర కీలకం : డా.పుట్ల శ్రీనివాస్

### మందుల సరైన వినియోగం, మోతాదు, భద్రతపై అవగాహన కల్పించాలి

**హైదరాబాద్, అక్టోబర్ 02 (జనంసాక్షి) :** ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమని హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పుట్ల శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ ఫార్మసిస్ట్స్ డే సందర్భంగా హైదరాబాద్ జిల్లా ఫార్మసీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, ఫార్మసిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డా.పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. మందుల సరైన వినియోగం, నిర్ణీత మోతాదు, ఔషధ భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టులు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రజలకు అవసరమైన ఆరోగ్య సమాచారాన్ని అందించడంలోనూ వారు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది 'ఎంపవరింగ్ ఫార్మసిస్ట్స్ ఫర్ హెల్తీయర్ ఫ్యూచర్స్' అనే థీమ్‌కు అనుగుణంగా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ఫార్మసిస్టుల సేవలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఫార్మసీ రంగం ప్రజారోగ్యానికి మరింత సమర్థవంతంగా సేవలందించాలని కోరుతూ, ఫార్మసీ అసోసియేషన్ నాయకులు, సభ్యులకు డా.పుట్ల శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కత్తి జనార్దన్, జిల్లా మాస్ మీడియా అధికారి జక్కుల రాములు, ఫార్మసీ నాయకులు సుదర్శన్ గౌడ్, జిల్లా ఫార్మసీ అసోసియేషన్ అధ్యక్షుడు పి.సురేష్ పాల్గొన్నారు.

# హయత్‌నగర్‌లో సీపీఐ ఆధ్వర్యంలో నిరసన

### ఎన్నికల ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ నిరసన



**హయత్‌నగర్, అక్టోబర్ 2 (జనం సాక్షి) :**
మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా హయత్‌నగర్‌లోని గాంధీ విగ్రహం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీపీఐ హయత్‌నగర్ మండల కన్వీనర్ అంబల రాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల హక్కులకు భంగం కలుగుతోందని ఆరోపిస్తూ, కేంద్ర ఎన్నికల సంఘం తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వెంటనే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు, ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల ప్రక్రియలో ఓటర్ల హక్కులు, ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఓటర్ల జాబితాలో అక్రమంగా పేర్లు తొలగిస్తున్నారనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా "మహాత్మా మన్నించు.. నీ జన్మదినాన ఇది భారతీయుల ఆత్మఘోష" అంటూ ఆయన వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, జిల్లా కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బొంగు అరుణ్ కుమార్ గౌడ్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ మండల కార్యదర్శి చెంది సుమతి, ఏఐవైఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, మండల కార్యదర్శి శాగంటి వీరన్న, ఏఐటీయూసీ నాయకులు రమేష్, శేఖర్, ఉపేందర్, కృష్ణ, అంకన్న, సౌజన్య, ఏఐఎస్ఎఫ్ మండల సంయుక్త కార్యదర్శి జూనోతల భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# ఇళ్లముందు, రోడ్లపై అక్రమంగా నిర్మిస్తే కూల్చివేతలు తప్పవు

### తోల్‌కట్టలో ఇళ్ల ముందు, రోడ్లపై నిర్మించిన అక్రమ నిర్మాణాల కూల్చివేతలు



**మొయినాబాద్, అక్టోబర్ 02, జనంసాక్షి:** రోడ్లు వెడల్పుగా ఉన్నప్పుడే ప్రజలకు, వాహనాదారులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని తోల్ కట్ట సర్పంచ్ రజితరవీందర్‌అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని తోల కట్ట గ్రామంలో ఇళ్ల ముందు రోడ్లపై నిర్మించిన అక్రమ నిర్మాణాలను జేసీబీ, డ్రోజర్ సహాయంతో తొలగింపు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్లపై అక్రమ నిర్మాణాలు నిర్మించడం వల్ల ప్రజలకు వాహనాదారులు ఇబ్బందిగా మారి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. తోల్ కట్ట గ్రామ మొదలుకొని చివరి వరకు గ్రామంలో ఇళ్ల ముందు, రోడ్లపై అక్రమంగా నిర్మించిన అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్నామన్నారు. ప్రజలకు ఇబ్బందులు, ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో కూల్చివేస్తున్నామన్నారు. తోల్కట్ట, ఎత్ మార్పల్లి, నక్కలపల్లి, చేవెళ్ల, షాబాద్, శంసాబాద్ వెళ్లే అనేక మంది వాహనాదారులు ఈ దారి గూండా వెళ్తున్నారన్నారు. వారి ఇబ్బందులను పరిష్కరిస్తున్నామన్నారు. ఈ రహదారిని సీసీ రోడ్డు మంజూరైందని వెంటనే నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేందర్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో పాల్గొనాలి

- మండల సర్పంచ్ సంఘం అధ్యక్షులు చింతకింది ప్రవీణ్ రెడ్డి
- మహిళా సంఘాల సభ్యులకు సన్మానం



**మొయినాబాద్, అక్టోబర్ 02, జనంసాక్షి:** ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే భర్తతో పాటు భార్య చేదోడువాదోడుగా ఉన్నప్పుడే ఆర్థికంగ అభివృద్ధి చెందుతారని ముఖ్యంగా మహిళలు మహిళా సంఘాలలో తీసుకుంటున్న రుణాలతో ఆర్థికంగా అభివృద్ధి చెందడం అభినందనీయమని మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు చింతకింది ప్రవీణ్ రెడ్డి పేర్కొన్నారు. మండల వరిధిలోని ఎత్ మార్పల్లి గ్రామంలో మహిళా సంఘాల వనితీరును అభినందిస్తు సంఘాల అధ్యక్షురాళ్లను గ్రామ పంచాయతీ ద్వారా సర్పంచ్ ప్రవీణ్డి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల లీడర్లను సన్మానించి మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు ప్రభుత్వం ద్వారా తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లిస్తే మళ్లీ ఆ రుణాలు డబుల్ ఇవ్వడం జరుగుతుందన్నారు. సక్రమంగా తీసుకున్న రుణాలు చెల్లించుకునేందుకు కృషి చేయాలన్నారు. మహిళా సంఘాలలో మహిళలందరూ ఐక్యమత్యంగా ఉన్నప్పుడే ఆదర్శ మహిళా సంఘాలుగా అబివృద్ధి చెందుతారని తెలిపారు. ఎత్ మార్పల్లిలో ఉన్న మహిళా సంఘాల వనితీరు మండలంలోనే భేష్గా పని చేస్తున్నారని సూచించారు. మహిళా సంఘాల సభ్యులు తోటి మహిళలకు విద్య రాయడం, చదవడం రాన్నప్పుడు నేర్పించాలన్నారు. విద్యతోనే ఆర్థికాభివృద్ధి అన్నారు. ఈ కార్యక్రమంలో వంచాయతీ కార్యదర్శి హర్షిత, ఉపసర్పంచ్ మల్లేష్, మహిళా సంఘాల అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

# 12వ వార్డులో రూ.55 లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణం

### పట్టణ, గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం :ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల, అక్టోబర్ 02 (జనంసాక్షి) :** పట్టణ, గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీలో రూ.55 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డు పనులను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమత వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పట్టణాలు, గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. చేవెళ్ల నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు తీసుకువచ్చి రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు తదితర మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామని చెప్పారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కాసుల రాము గౌడ్, మాజీ సర్పంచ్, ప్రస్తుత కౌన్సిలర్ బండారి శైలజ ఆగిరెడ్డి, స్థానిక కౌన్సిలర్ అత్తెల్లి మనీషా అనంత్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, కౌన్సిలర్లు కల్యాణి యాదగిరి, కరికె మీనాక్షి, సుచిత బల్వంత్ రెడ్డి, మాధవి యాది రెడ్డి, మంగమ్మ మల్లేష్, దావల్గారి గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, పైండ్ల మధుసూధన్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, పెద్దోళ్ల దయాకర్, దూత మల్లేష్, తాళ్ళపల్లి నర్సింహులు, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, మండల, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు గిరిధర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్ గారి జనార్ధన్ రెడ్డి, , కోఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, కేశారం శ్రీనివాస్, మధుసూధన్ గుప్తా, ఉప సర్పంచులు గంగి యాదయ్య, టేకులపల్లి శ్రీనివాస్,, యూత్ కాంగ్రెస్ నాయకులు మల్గారి కార్తిక్ రెడ్డి, పార్టీ నాయకులు, కుంచం శివ కుమార్, ఎర్ర మల్లేష్ పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి ది సిటిజన్స్ కౌన్సిల్ ఆర్థిక సాయం

**రాజేంద్రనగర్,అక్టోబర్2(జనంసాక్షి):**
ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం సామాజిక బాధ్యత అని కౌన్సిల్ ప్రతినిధులు పేర్కొన్నారు. శుక్రవారం కిడ్నీ వ్యాధితో చికిత్స పొందుతున్న నెక్నాంపూర్‌కు చెందిన పాకాల యాదయ్యే కుటుంబానికి ది సిటిజన్ కౌన్సిల్ ప్రతినిధులు ఆర్థిక సహాయం అందించారు.కౌన్సిల్ అధ్యక్షుడు బొమ్మ ఉపేంద్రనాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్ ఆరిఫ్ మహమ్మద్, కార్యవర్గ సభ్యుడు రమ్మ సుబ్బారెడ్డి సహాయం అందించారు. వ్యవస్థాపక ఛైర్మన్ ధూళిపాళ సీతారాం, సంయుక్త కార్యదర్శి అనుపమ్ కపూర్, సభ్యులు ఆకుల నరేష్, రామచంద్ర రావు పాల్గొన్నారు.

## డీసీసీ పారిజాత నర్సింహా రెడ్డికి ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, మనోహర్‌రెడ్డి శుభాకాంక్షలు

**చేవెళ్ల, అక్టోబర్ 02 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షురాలిగా ఎన్నికైన చిగిరింత పారిజాత నరసింహా రెడ్డిని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు ఎమ్మెల్యేలు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని ఆకాంక్షించారు.

జనంసాక్షి

# మహాత్మా గాంధీజీ జీవితం అందరికీ ఆదర్శం

- **సత్యం అహింస,శాంతి,లకు ప్రతీక మహాత్మా గాంధీ**
- **రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ గుప్తా, సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా**
- **కడ్తాల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ 157 వ జయంతి వేడుకలు**



**కడ్తాల్ అక్టోబర్ 02(జనంసాక్షి):**
గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం నిర్మాణం కోసం ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, తలకొండ పల్లి మాజీ జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గుప్తా,డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్లు, కడ్తాల సింగల్ విండో చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా,లు అన్నారు.శుక్రవారం కడ్తాల మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకు న్నారు. పట్టణంలో ఉన్న గాంధీజీ విగ్రహానికి ఉప్పల వెంకటేష్ గుప్తా,గంప వెంకటేష్ గుప్తా,కౌన్సిలర్ పాపిశెట్టి రాము పలువురు నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.సత్యం,అహింస, శాంతి అనే మూడు సూత్రాలతో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు.గాంధీజీ చూపిన బాటలో నడిచి,ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.ఆంగ్లేయులతో పోరాటం చేసి దేశానికి స్వాతంత్ర్యం తీసు కొచ్చిన మహా నాయకుడు అని వారు గుర్తు చేశారు.ఒక్క రక్తపాతం జరగకుండా అహింసా మార్గాన్ని ఎంచుకొని దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహానుభావుడని కొనియాడారు.అనంతరం ప్రభుత్వ పాఠశాలలలో మొక్కలు నాటారు. ఆసుపత్రిలోని రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు.పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బిక్షపతి,ఉపసర్పంచ్ యాదగిరి రెడ్డి,మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,వార్డు సభ్యులు లక్ష్మమ్మ మల్లయ్య, నూర్జహాన్ బేగం జహంగీర్, కృష్ణవేణి రమేష్,ఎర్రోళ్ల రాఘవేందర్, మమతా మహేష్,భాను కిరణ్,కొప్పు వసంత కృష్ణ,దుడ్డు పుల్లమ్మ నాగరాజు,మాదారం గణేష్ గౌడ్,మంకీ మహేష్, ముత్తికృష్ణ, విజయ్ కుమార్,ఎం.రవి నాయక్,మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కంబాలపల్లి పరమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్,మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, సీనియర్ నాయకులు గంప శ్రీనివాస్ గుప్తా, సింగల్ విండో డైరెక్టర్ జోగు వీరయ్య,ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అర్థం వాసుదేవ్ గుప్తా,ప్రధాన కార్యదర్శి రామకృష్ణ గుప్తా,యువజన సంఘం అధ్యక్షుడు వీరేంద్ర గుప్తా,రవికుమార్ గుప్తా,రమేష్ గుప్తా, లక్ష్మణ్, ప్రకాష్, గంప చంద్రయ్య,గంప వీరయ్య,కంబాలపల్లి అంజి, సిద్దిగారి సురేష్,ఒగ్గు మహేష్,లాయక్ అలీ, యాదిరెడ్డి, సాయిరెడ్డి, గ్రామ పెద్దలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దేశంలో ఏదైనా అంతర్జాతీయ ఎయిర్ పోర్టుకు పీవీ నర్సింహారావు పేరు పెట్టాలి

**సామాజిక కార్యకర్త , నిర్మలానంద ఆతీత సద్గురు మైలంపల్లి రాజారావు**



**కాప్రా, అక్టోబర్ 2, (జనం సాక్షి ) :** దక్షిణ భారతదేశపు అపర మేధావి బహుభాషా కోవిదులు దివంగత మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్మారకార్థం ఢిల్లీలో సంస్మర ణార్థం ఏర్పాటుకు నామకరణం చేయడంతో పాటు, దక్షిణ భారతదేశపు నాయకులు గౌరవించాల్సిన బాధ్యత దేశ ప్రభుత్వానికి ఉందని సామాజిక వేత్త, బహుముఖ ప్రజ్ఞాశాలి, శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి వంశపారం పర్య శిష్యులు నిర్మలానంద అతీత సద్గురు మైలంపల్లి రాజారావు పేర్కొన్నారు. ఏఎస్ రావు నగర్, దేశంలో నీ ఏదైనా అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్ కు మాజీ ప్రధాని పి వి నర్సింహారావు పేరు పెట్టాలని స్థానిక సామాజిక కార్యకర్త మైలపల్లి రాజారావు కోరారు. శుక్రవారం కాప్రా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాల నుంచి దేశ ప్రధానిగా పని చేసి ఆర్థిక సంస్కర్త పీవీని చిన్న చూపు తగదు అన్నారు. దిల్లీలో పి వి స్మారకర్దం ప్రత్యేక మ్యూజియం ఏర్పాటు చేయాలన్నారు. పీవీ పేరును భావితరాలు చిరస్థాయిగా గుర్తుంచుకునేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ చూపాలని అన్నారు. ఈ విషయమై త్వరలో భవిషత్ కార్యాచరణ రూపొందించ నున్నట్లు రాజారావు తెలిపారు..

# టిఆర్ఎస్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గాంధీ జయంతి వేడుకలు

**ముఖ్యఅతిథిగా హాజరైన శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ వాసవి చంద్రశేఖర ప్రసాద్**



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 02 (జనంసాక్షి) :** మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాలలో టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నిర్వహించిన బాపూజీ జయంతి వేడుకలకు శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి మరియు గ్రేటర్ హైదరాబాద్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వాసిలి చంద్రశేఖర ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని జయంతి వేడుకలను ఘనంగా ప్రారంభించారు. ఇందులో భాగంగా మదీనా గూడ డివిజన్ పరిధి టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మక్తా మహబూబ్ పేట్ డివిజన్ పరిధలో డివిజన్ అధ్యక్షులు గుండె దయానంద ముదిరాజ్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన వేడుకలకు వాసులు చంద్రశేఖర ప్రసాద్ హాజరై గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గాంధీజీ జయంతిని పురస్కరించుకుని మియాపూర్ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులకు వాసవి చంద్రశేఖర ప్రసాద్ ఆధ్వర్యంలో చీరలను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు పారిశుద్ధ కార్మికులు మాట్లాడుతూ తమ సంక్షేమం కోసం, ప్రజాహిత కార్యక్రమాల కోసం వాసిలి చంద్రశేఖర ప్రసాద్ ఎంతో కృషి చేస్తున్నారని, ప్రతిరోజు సమాజం కోసం కృషి చేసే తమ వంటి వారికి ఆయన చేయూతను అందించడం గొప్ప మానవతా దృక్పథానికి నిదర్శనం అని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కుమార్ కురుమ, విష్ణు చారి, ప్రవీణ్, రాంభూపాల్ రెడ్డి, చంటి, నవీన్, స్వామి గౌడ్, సూర్య ప్రకాష్, లక్ష్మి, మాధవి, నవీన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలు,అహింసా మార్గం నేటి సమాజానికి స్ఫూర్తిదాయకం

- **మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి సేవలు చిరస్మరణీయం**
- **మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి**



**తలకొండపల్లి అక్టోబర్ 02 (జనంసాక్షి):**
తలకొండపల్లి మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ,మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు గురువారం ఘనం గా నిర్వహించారు.తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద మహాత్మా గాంధీ లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాసు శ్రీనివాస్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ ఆదర్శాలు నేటి తరానికి ఆదర్శం అన్నారు.గాంధీజీ చూపిన సత్యం,అహింస,శాంతి,మార్గాలు ప్రపంచానికే శాంతి సందేశాన్నిచ్చాయి అని పేర్కొన్నారు.సామాజిక సమరత కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయం అని అన్నారు.భారతరత్న మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి చేసిన సేవలు మరువ లేనివి అన్నారు.నిజాయితీ,నిస్వార్థం,అత్యంత సాధారణ జీవితం గడుపుతూ దేశ రెండవ ప్రధానిగా అత్యున్నత సేవలను అందించారని కొనియాడారు.జై జవాన్,జై కిసాన్,నినాదంతో సైనికులను,రైతులను గౌరవిస్తూ దేశానికి ధైర్యాన్ని నింపారని తెలిపారు.యువత ఈ మహనీ యుల ఆశయాలను కొనసాగించాలని,వారి ఆదర్శాలను పాటించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ అజీమ్,డిసిసి ప్రధాన కార్యదర్శి రఘురాములు,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డిగ్రీ,కృష్ణ మైనారిటీ మండల అధ్యక్షులు ఆరిఫ్,సర్పంచ్ భారతమ్మ గోపాల్, మాజీ సర్పంచులు రమేష్,శ్రీశైలం,టౌన్ పార్టీ అధ్యక్షులు రమేష్,మాజీ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జనార్దన్ రెడ్డి,నాయకులు బిక్షపతి,రామస్వామి,బోళ్ల యాదగిరి,జుట్టు తిరుపతి,జూలపల్లి శ్రీని వాస్, రాఘవేందర్ గౌడ్,పురుషోత్తం,కిరణ్,సురేష్,పవన్ వాల్మీకి, జగ్గారెడ్డి,రబ్బాని,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అడ్డంకులు ఎన్ని సృష్టించిన ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పని చేసి చూపిస్తా

**సర్పంచుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరణం కీర్తి రామకృష్ణ**



మోమిన్ పేట అక్టోబర్ 2 (జనం సాక్షి) : గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతున్న తమను అడ్డుకోవడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా ఎన్ని అడ్డంకులు గుర్తించిన ప్రజల యోగ క్షేమాలు ప్రజాసంక్షేమమే లక్ష్యమని గ్రామాభివృద్ధి కోసం పాటుపడతానని రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి కరణం కీర్తి రామకృష్ణ పేర్కొన్నారు, శుక్రవారం గాంధీ జయంతి పురస్కరించుకుని త్రాగునీటి కోసం గ్రామంలోని ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గ్రహించి రెండు బోర్లు వేయించడం జరిగింది అట్టి బోర్లలో భగవంతుని కరుణ వల్ల పుష్కలంగా నీళ్లు రావడంతో గ్రామంలోని ఇక త్రాగునీటి సమస్య తీరిందని ఆమె అన్నారు, ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందించే విధంగా, తన కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు ప్రజల పక్షాన ఉండి ప్రజలకు అన్ని సద్దు పాయాలు కల్పనాకై కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మహేందర్ రెడ్డి, శంకర్, బిచ్చయ్య, కాసిం, రాజమణి, నాగమణి, వినోద, స్వరూప, తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోండి

- **జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు**
- **చౌదర్ పల్లి సర్పంచ్ మేరిగా భారతమ్మ గోపాల్, తలకొండపల్లి ఏపీవో కృష్ణ**



**తలకొండపల్లి అక్టోబర్ 02(జనంసాక్షి):**
తలకొండపల్లి మండలంలోని చౌదర్ పల్లి గ్రామంలో సర్పంచ్ మేరిగా భారతమ్మ గోపాల్ అధ్యక్షతన గ్రామసభ ఘనంగా నిర్వహించారు. అంతకముందు జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భ ంగా సర్పంచ్ మాట్లాడుతూ.. మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం ఏర్పాటు చేసిన గ్రామసభలో గ్రామ అభి వృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు.ఉపాధి హామీ పథకం పనుల్లో భాగంగా ఏర్పాటుచేసిన సభకు హాజరైన ఏపీవో కృష్ణ మాట్లాడారు. విబి,జి-రామ్-జి,విజిపిపి ప్రణాళికలపై గ్రామసభలో విస్తృతంగా చర్చించారు.అవసరమైన కుటుంబాలకు కొత్త జాబ్ కార్డులు జారీ చేస్తామన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఉపాధి పనులను గుర్తించి విజిపిపి,లో పొందుపరిచి 200 శాతం సెల్ఫ్ ఆఫ్ వర్క్స్ సిద్ధం చేసే విధంగా గ్రామంలో ఉపాధి అవకాశాలను పెంచాలని తీర్మానం చేశారు.అలాగే గ్రామంలోని వనరులు,నీటి వనరులు,నివాస ప్రాంతా లు, ప్రజల అవసరాలను గుర్తించేందుకు రిసోర్స్ మ్యాప్,సోషల్ మ్యాప్ లను గ్రామసభలో ప్రజలకు వివరించారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని కోరారు.అదేవిధంగా ఎల్నినో నేపథ్యంలో నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయిస్తూ ఇంకుడు గుంతలు, పంట కుంటలు, ఊట కుంటలు, బోర్వెల్ రీచార్జ్, చెరువుల పూడికతీత తదితర పనులను చేపట్టాలని చర్చించారు.సంబంధిత శాఖల సమన్వయంతో అభివృద్ధి,ఉపాధి పనులను సమర్థవంతంగా పూర్తి చేయాలని గ్రామ సభలో నిర్ణయం నిర్ణయం తీసుకున్నట్లు వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మహేందర్,వార్డు సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి,శేఖర్,మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ,ఆశ వర్కర్ మాధవి,అంగన్వాడీ టీచర్ నిర్మల, నాయకులు శ్రీరామ్ రెడ్డి, రఘుమారెడ్డి, ప్రసాద్, రమేష్, అంజి, అంజయ్య, ఉపాధి హామీ సిబ్బంది,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# టీడబ్ల్యాయూ, ఎస్‌డబ్ల్యూఎఫ్ కూటమిని గెలిపించండి

- ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు
- ఇబ్రహీంపట్నం డిపోలో ఆర్టీసీ ఎన్నికల ప్రచారం
- ఎస్.డబ్ల్యూ.ఎఫ్ డిపో కార్యాలయం ప్రారంభం



**రంగారెడ్డి, అక్టోబర్ 2 (జనంసాక్షి) :** అక్టోబర్ 9న జరిగే ఆర్టీసీ ఎన్నికల్లో అశ్వద్ధామ రెడ్డి బలపరిచిన టీఎంయూ, స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఎస్ డబ్ల్యూఎఫ్ (సిఐటీయు) ఐక్య కూటమికి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఎస్.డబ్ల్యూ.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీఎస్ రావు అన్నారు. ఇబ్రహీంపట్నం ఆర్టీసీ బస్ డిపోలో ప్రచారం నిర్వహించారు. కండక్టర్లు, డ్రైవర్లను, సిబ్బందిని ఓట్లు వేయాలని అభ్యర్థించారు. అనంతరం ఎస్.డబ్ల్యూ.ఎఫ్ ఇబ్రహీంపట్నం డిపో కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్ డబ్ల్యూఎఫ్ నాయకత్వంలో ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి సుదీర్ఘకాలం పాటు పోరాటాలు చేశామన్నారు. ఉద్యోగుల హక్కులతో పాటు సంస్థ పరిరక్షణ కోసం సిఐటీయు పోరాడిందన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం, సంస్థ పరిరక్షణకు సంపూర్ణ అవగాహన కలిగి పరిష్కారాలు చూపగలిగిన రాజులేని పోరాటాలు చేయగలిగే టిడబ్ల్యూ.యు, ఎస్.డబ్ల్యూ.ఎఫ్ కూటమికి రాబోయే ఎన్నికల్లో అత్యధిక ఓట్లు వేసి గుర్తింపు సంఘంగా ఎన్నుకోవాలన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయటానికి ఈ కూటమి కృషి చేస్తుందన్నారు. ఆర్టీసీ కార్మికుల వేతనాలు పెరగడంతో పాటు ఆర్.పి.ఎస్ ను కోల్పోకుండా కాపాడటానికి కృషి చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల ఆర్టీసీ కార్మికుల ఉద్యోగాలకు సంస్థ విస్తరణకు ముప్పు ఏర్పడుతుందన్నారు. విద్యుత్ బస్సులను నేరుగా ఆర్టీసీనే కొనుగోలు చేయాలన్నారు. అన్ని కేటగిరీలలో పని భారం వేధింపులు విపరీతంగా పెరిగిపోయాయని, ఎనిమిది గంటల పని దినాన్ని, ట్రాఫిక్ సెక్షన్లో అమలు చేసేలా కూటమి కృషి చేస్తుందని తెలిపారు. మహిళా కార్మికులకు అవసరమైన సదుపాయాలు కల్పించడం కోసం కూటమి కట్టుబడి ఉందన్నారు. కండక్టర్, డ్రైవర్లను ,గ్యారేజీలలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో కాకుండా రెగ్యులర్ ప్రాతిపదికన రిక్రూట్మెంట్ చేయుటకు కూటమి కృషి చేస్తుందని తెలిపారు. బాణం గుర్తుపై అత్యధిక ఓట్లు వేసి గెలిపించగలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పి.రవీందర్ రెడ్డి, ఎస్.డబ్ల్యూ.ఎఫ్ రీజనల్ సెక్రటరీ ఎస్. కృష్ణ, జోనల్ ప్రెసిడెంట్ ప్రకాష్, రాష్ట్ర కార్యదర్శి జి.ఆర్ రెడ్డి, టిఎంయూ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి.ఆర్ చందర్, డిపో ప్రెసిడెంట్ టి.ఎస్ రెడ్డి, డిపో సెక్రటరీ ఎంసీ జంగయ్య, జిల్లా మైసయ్య, ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో అధ్యక్ష కార్యదర్శులు చెరుకూరి నరసింహ పల్నాటి జంగయ్య సిఐటీయు మున్సిపల్ కార్యదర్శి సిహెచ్ ఎల్లేష్, మండల కన్వీనర్ జగన్ పోల్కంపల్లి, ప్రజా సంఘాల నాయకులు బి.సామెల్, బుగ్గరాములు, యాదగిరి పాల్గొన్నారు.

# గాంధీజీ చూపిన మార్గం దేశ ప్రజలకు అనుసరణీయం: సైబరాబాద్ పోలీస్ బాస్



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 02 (జనంసాక్షి) :** భారత ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు మహాత్మా గాంధీ చూపిన మార్గం దేశ ప్రజలకు అనుసరణీయమని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం రమేష్ పేర్కొన్నారు. ఈ మేరకు సైబర్ పోలీస్ కమిషనరేట్ కార్యాల యం ఆవరణలో ఏర్పాటు చేసిన గాంధీజీ జయంతి వేడుకలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ గాంధీజీ ప్రధాన ఆశయాలైన 'సత్యం - అహింసా' మార్గాలు ప్రతి ఒక్కరికీ ఎంతో అనుసరణీయ మన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలు, పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావాన్ని పెంపొం దించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ప్రజలకు న్యాయం చేయడం, బాధ్యతాయు తంగా విధులు నిర్వహించడం, సమాజ సేవకు అంకితభావంతో పనిచేయడం పోలీసుల ప్రధాన కర్తవ్యమని సి పి తెలిపారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, శాంతియుతమైన సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు నిజాయితీగా కృషి చేయడంద్వారా సమసమాజ స్థాపనకు నాంది పలకాలని పునరుద్ఘాటించా రు. ఈ కార్యక్రమంలో డిసిపిలు అన్నపూర్ణ, సంజీవ్, షామీర్, హనుమంతరావు మరియు ఇతర పోలీసులతాధికారులు పాల్గొన్నారు.




## మహాత్మా గాంధీకి నివాళులర్పిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా

**హైదరాబాద్ సిటీ, (జనం సాక్షి) :** గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. గాంధీజీ చూపిన అహింస, సత్యం, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆమె సూచించారు.

# అల్లాపూర్‌కు రూ.1.50 కోట్లతో రోడ్డు

**నాడు-నేడు అల్లాపూర్ రహదారి అభివృద్ధికి ప్రసాద్ కుమార్ చొరవ**

**ధారూర్,అక్టోబర్ 2(జనంసాక్షి) :** ధారూర్ మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామానికి నాగసముందర్ నుంచి రూ.1.50 కోట్ల నిధులతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేయడంపై గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి వెంకటేశం హర్షం వ్యక్తం చేశారు. గ్రామానికి మెరుగైన రవాణా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర శాసనసభ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరు చేశారని తెలిపారు. అల్లాపూర్ గ్రామ రహదారి అభివృద్ధికి గతంలోనూ ప్రసాద్ కుమార్ చొరవ చూపారని,ప్రస్తుతం మరోసారి రూ.1.50 కోట్ల నిధులు మంజూరు చేయడం గ్రామాభివృద్ధికి దోహదపడుతుందని సర్పంచ్ పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలు, రైతులు, వాహనదారుల ప్రయాణ ఇబ్బందులు తగ్గి రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని తెలిపారు.రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.అలాగే నిధుల మంజూరుకు సహకరించిన మండల అధ్యక్షుడు మాన్సింగ్,మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులోనూ అల్లాపూర్ గ్రామంలోని మౌలిక సదుపాయాల అభివృద్ధికి సహకరించాలని కోరారు.

# దేవరయాంజాల్‌లో లైఫ్ సేవ్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో 15 సంవత్సరాలుగా రక్తదాన శిబిరం



**శామీర్ పేట్, అక్టోబర్ 2(జనం సాక్షి) :** జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా శామీర్‌పేట్ డివిజన్ పరిధిలోని పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, యువకులు మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. దేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లైఫ్ సేవ్ ఆర్గ నైజేషన్ ఆధ్వర్యంలో 15వ సంవత్సరం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. లైఫ్ సేవ్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు బిటెక్ సాయికిరణ్ గౌడ్, సభ్యులు పి.రాజశేఖర్ గౌడ్, జి.శ్రీనివాస్ రెడ్డి, యస్. కరుణాకర్ రెడ్డి, టీ.ప్రవీణ్, జే.వెంకటేశ్, యస్. నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ రక్తదాన శిబిరం నిర్వహించా రు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన పలువురు నాయకులు మహాత్మాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం చేయడం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఎంతోమంది ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని,యువత స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ శిబిరంలో సుమారు 50 మంది రక్తదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్ రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పి.మహిపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్,జాతీయ కళా మండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్, మాజీ కౌన్సిలర్ పి.నర్సింగ్ రావు గౌడ్, మాజీ వార్డ్ సభ్యులు డి.ప్రకాష్ గౌడ్, రామాలయం మాజీ చైర్మన్ పి. లక్ష్మీనారాయణ, మాజీ ధర్మకర్తలు పి.నర్సింహారెడ్డి, బి.శ్రీనివాస్, డి.రాజమోహన్, తదితరులు పాల్గొన్నారు.మహాత్మాగాంధీ చూపిన అహింస, సత్యం,సేవా మార్గాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పలువురు నాయకులు పిలుపునిచ్చారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తూ వరుసగా 15వ సంవత్సరం సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న లైఫ్ సేవ్ ఆర్గనైజేషన్ సభ్యులను వారు అభినందించారు.

# మానసిక ఆరోగ్య సేవలకు గుర్తింపు

- డా. నోముల వెంకటేశ్వర్లుకు "బాపు బాట" రాష్ట్రస్థాయి అవార్డు
- రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత చేతుల మీదుగా ఘన సత్కారం



**హయత్ నగర్, అక్టోబర్ 2 (జనం సాక్షి) :** మానసిక ఆరోగ్య అవగాహన, కౌన్సెలింగ్, విద్యార్థుల మానసిక శ్రేయస్సు, సమాజ సేవా రంగాల్లో అందిస్తున్న సేవలకు గుర్తింపుగా సీనియర్ సైకాలజిస్ట్, అసోసియేట్ ప్రొఫెసర్, తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు డా. నోముల వెంకటేశ్వర్లుకు "బాపు బాట-రాష్ట్రస్థాయి అవార్డు" లభించింది. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీ జ్ఞాన్ ప్రతిష్ఠాన్, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ ఎల్.బి. స్టేడియంలో నిర్వహించిన "మహాత్మా గాంధీ శాస్త్రీయ విజ్ఞాన సదస్సు--స్వదేశీ మేళా 2026" కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందజేశారు. రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి కల్వ సుజాత చేతుల మీదుగా డా. నోముల వెంకటేశ్వర్లు అవార్డును స్వీకరించారు.

మానసిక ఆరోగ్య రంగంలో డా. నోముల వెంకటేశ్వర్లు అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా కల్వ సుజాత అభినందించారు. విద్యార్థుల్లో ఒత్తిడి, ఆందోళన, భావోద్వేగ సమస్యలు, ఆత్మవిశ్వాసం, మానసిక శ్రేయస్సుపై అవగాహన కల్పించడంతో పాటు కౌన్సెలింగ్, వర్క్‌షాప్‌లు, సెమినార్లు, కమ్యూనిటీ అవుట్‌రీచ్ కార్యక్రమాల ద్వారా ఆయన సేవలందిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు."బాపు బాట" కార్యక్రమం ద్వారా సత్యం, అహింస, శాంతి, కరుణ, సేవ, జాతీయ సమైక్యత వంటి మహాత్మా గాంధీ విలువలను సమాజంలో విస్తరించేందుకు కృషి చేస్తున్న సేవాభావులను గుర్తించి సత్కరిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా డా. నోముల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, మానసిక ఆరోగ్య రంగంలో అందిస్తున్న సేవలకు ఈ అవార్డు ద్వారా లభించిన గుర్తింపు మరింత బాధ్యతను పెంచిందన్నా రు. మహాత్మా గాంధీ చూపిన సేవా మార్గంలో సమాజ మానసిక శ్రేయస్సు కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నక్కా శ్రీనివాస్ యాదవ్, గాంధారి ప్రభాకర్ తదితరులు పాల్గొని డా. నోముల వెంకటేశ్వర్లును అభినందించారు. ఈ కార్యక్రమానికి నక్కా యాదగిరి స్వామి యాదవ్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ ఫౌండేషన్ సహకారం అందించింది. అవార్డు ప్రదానానికి సహకరించిన నిర్వాహకులు, అతిథులు, కార్యక్రమంలో పాల్గొన్న వారికి డా. నోముల వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు.





## గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు

### కీసరలో మహాత్ముడి విగ్రహానికి పూలమాలలు వేసిన నాయకులు, అధికారులు

**కీసర, అక్టోబర్ 02 (జనంసాక్షి) :** గాంధీజీ ఆశయాలు, సత్యం, అహింసా సిద్ధాంతాలు సమాజాభివృద్ధికి పునాదులని రమేష్ గుప్తా అన్నారు. కీసర లో మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా గాంధీజీ విగ్రహానికి నాయకులు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన చూపిన సత్యం, అహింస మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీ రామలింగం, రమేష్ గుప్తా, కేదారి, రగుల రమేష్, సంతోష్, రాజు, కృష్ణారెడ్డి, సరహి రెడ్డి, బల్లి శ్రీధర్, ఖాదర్ పాషా, అన్వార్ పాషా, దయానందు, నల్ల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జవహర్‌నగర్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**జవహర్‌నగర్, అక్టోబర్ 2 (జనంసాక్షి):** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జవహర్‌నగర్‌లో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జవహర్‌నగర్ మాజీ మేయర్, జవహర్‌నగర్ 3వ డివిజన్ అధ్యక్షులు దొంతగాని శాంతి కోటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ గొడుగు వేణు, మనోదర్ రెడ్డి, చింతల శ్రీనివాస్, మాట్లా శ్రీనివాస్, సత్యం, వంశరాజ్, ఎరగుండ్ల వెంకటేశ్వర్లు, గజ్వెల్ శంకర్, వీర్ల భుజంగం, నాయకం భాస్కర్, నంగునూరి అశోక్, పొలాస కిరణ్, సోమేశ్ చారి, రాజు యాదవ్, కోయడ రాజు యాదవ్, కాలేషా, చాకలి జనార్దన్, శ్రీనివాస్, నర్సిములు తదితరులు పాల్గొన్నారు. అలాగే అండాలు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులర్పించారు.

## బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ వద్ద గాంధీ జయంతి



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 2( జనం సాక్షి) :** గాంధీ జయంతి సందర్భంగా సిఎంసి నిజాంపేట్ సర్కిల్ 58లో 2 బి హెచ్ కె కేసీఆర్ డబుల్ బెడ్రూంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు కాసాని వీరేష్ ముదిరాజ్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి దేశ ప్రగతికి సమాజానికి చేసిన సేవలను కొనియాడారు ఆయన చేసిన ఉప్పు సత్యాగ్రహం శాంతి, సహనం పట్ల ప్రజలకు వివరంగా తెలిపారు. అనంతరం పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రగిరి సతీష్ తో పాటు సలీం డబుల్ బెడ్రూం చైర్మన్, ఈ సెవెంత్ బ్లాక్ అధ్యక్షుడు హైమద్ భాయ్ కార్యక్రమంపాల్గొన్నారు.

# గాంధీ చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలి

### మండలంలోని పలు గ్రామాల్లో ఘనగా గాంధీ జయంతి వేడుకలు



**శంకర్‌పల్లి, అక్టోబర్ 2 ( జనం సాక్షి) :** జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస,శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పలువురు సర్పంచులు పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, ఐక్యత,సోదరభావం పెంపొందించేందుకు గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం శంకర్‌పల్లి మండలంలోని పలు గ్రామాల్లో గాంధీజీ చిత్రపటాలకు, విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ బలవంత్ రెడ్డి గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాంధీజీ చూపిన సత్యం,అహింస మార్గం నేటి సమాజానికి కూడా ఎంతో అవసరమన్నారు. యువత గాంధీజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో ముందుండాలని కోరారు. మున్సిపల్ కార్యాలయంలో వైస్ చైర్మన్ శ్వేతా పాండురంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గోవిందమ్మ గోపాల్ రెడ్డి గాంధీజీకి నివాళులు అర్పించారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా పనిచేయాలని వారు పేర్కొన్నారు. శేరిగూడ గ్రామంలో సర్పంచ్ నివేదిత ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ.. గాంధీజీ చూపిన బాటలో నడవడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అన్నారు. ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తూ గ్రామాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మోకిల గ్రామంలో సర్పంచ్ చిట్టెంపల్లి శేఖర్ మాట్లాడుతూ.. గాంధీజీ సిద్ధాంతాలు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచాయని, ఆయన ఆశయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో సేవాభావంతో ముందుకు సాగుతామని తెలిపారు. మహాలింగాపురం గ్రామంలో సర్పంచ్ మాచన్నగారి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ..సత్యం,అహింస, స్వచ్ఛతకు గాంధీజీ ఇచ్చిన ప్రాధాన్యతను ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. గ్రామాల అభివృద్ధితో పాటు పరిశుభ్రతకు ప్రజలు సహకరించాలని కోరారు. కొండకల్ గ్రామంలో సర్పంచ్ ఎరుకల శేఖర్ మాట్లాడుతూ..గాంధీజీ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలను పాటిస్తూ ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని అన్నారు.మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన గాంధీ జయంతి కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొని జాతిపితకు ఘనంగా నివాళులు అర్పించారు.



## గాంధీచూపిన బాటలోనే పురోగతి

### హౌసింగ్ పీడీ సిద్ధార్థ

### మేడ్చల్ కలెక్టరేట్‌లో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 02 (జనంసాక్షి) :** మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింసా మార్గాలు నేటి సమాజానికి మార్గదర్శకాలని హౌసింగ్ పీడీ సిద్ధార్థ అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా హౌసింగ్ పీడీ సిద్ధార్థ, ఎల్‌డీఎం శివప్రసాద్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సిద్ధార్థ మాట్లాడుతూ.. గాంధీజీ ఆశయాలు, సత్యం, అహింసా సిద్ధాంతాలు సమాజాభివృద్ధికి పునాదులని అన్నారు. వాటిని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు. ఎల్‌డీఎం శివప్రసాద్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్ముడు చేసిన త్యాగాలు, దేశ ప్రజల్లో నింపిన జాతీయ చైతన్యం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్, పోలీసు శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## పిజెఆర్ స్టేడియంలో ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు

**శేరిలింగంపల్లి, అక్టోబర్ 02 (జనంసాక్షి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ డివిజన్ పరిది పి జె ఆర్ స్టేడియంలో అరికె పూడి గాంధీ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఏర్పాటుచేసిన వేడుకలకు రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ చైర్మన్ అరికెపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం గాంధీజీ ఎన్నో త్యాగాలకు సిద్ధపడి బ్రిటిష్ పరిపాలన నుండి భరతమాత దాశ్య శృంకలాలను తెచ్చి వేయడం జరిగిందని గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, ఉప్పలపాటి శ్రీకాంత్, నార్నే శ్రీనివాసరావు, అశోక్ గౌడ్, మాజీ కౌన్సిలర్ రవీందర్, మిరియాల రాఘవరావు, కర్ణాకర్ గౌడ్, అక్బర్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.



## బాపూజీనగర్‌లో ఘనంగా గాంధీ జయంతి

**కీసర, అక్టోబర్ 02 (జనంసాక్షి) :** మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ నాగారం డివిజన్ పరిధిలోని బాపూజీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సత్యం, అహింస, సేవాభావం వంటి గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాగారం మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు కొమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి, మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, అన్నరాజు సుమిత్ర సురేష్, నాగారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూమయ్య యాదవ్, ముప్పు శ్రీనివాస్ రెడ్డి, శిలాసగారం నాగేందర్, కౌకుట్ల జీవన్ రెడ్డి, పంగ శ్రీహరి, దాసరి రామ్ రెడ్డి, వివిద కాలనీల సంక్షేమ సంఘం అధ్యక్షులు, సత్యంరాజు, నర్సింహా, కిషన్ నాయక్, చెండి శ్రీనివాస్, మోడల నర్సింహా, బాపూజీ నగర్ కాలనీ అధ్యక్షుడు కమ్మంపాటి యాకయ్య, అధ్యక్షుడు దుందురపు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అబ్బోజు రామ్ సుధాకర్, ఘంట రమేష్, కుంబోజి శరత్, బుడ్డ మురళి, బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శం

## మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ నాయక్



**కొడంగల్, అక్టోబర్ 2 (జనం సాక్షి):** కొడంగల్ మున్సిపల్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ నాయక్, మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ శంకర్ నాయక్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు సమాజానికి ఎప్పటికీ ఆదర్శప్రాయమని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, శాంతియుత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతికి ఎమ్మెల్యే కాలే యాదయ్య ఘన నివాళులు



**చేవెళ్ల, అక్టోబర్ 02 (జనంసాక్షి)** జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధానమంత్రి లాల్‌బహాదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే కాలే యాదయ్య వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ, లాల్‌బహాదూర్ శాస్త్రి దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. వారి ఆశయాలను ప్రజలు ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతా వెంకట్‌రెడ్డి, వైస్ చైర్మన్ రాము గౌడ్, కమిషనర్ యాదగిరి, పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు బండారి శైలజ ఆగిరెడ్డి, కల్యాణి యాదగిరి, కరికే మీనాక్షి, మాధవి యాది రెడ్డి, సుచిత బల్వంత్‌రెడ్డి, మంగమ్మ మల్లేష్, శ్రీనివాస్‌రెడ్డి, పైండ్ల మధుసూదన్‌రెడ్డి, దావల్గారి గోపాల్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, క్రిష్ణా నాయక్, పెద్దోళ్ల దయాకర్, తాళ్లపల్లి నర్సింహులు, దూత మల్లేష్, కో-ఆప్షన్ సభ్యులు రవీందర్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది రాఘవేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అలియాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**శామీర్ పేట్, అక్టోబర్ 2(జనంసాక్షి) :** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అలియా బాద్ మున్సిపల్ కార్యాలయం దగ్గర మున్సిపల్ చైర్మన్ కంఠం శిరీష కృష రెడ్డి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడు తూ.. మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్ర్యం కొరకు చేసిన పోరాటాలు గుర్తుచేసుకున్నారు వారి ఆశయాల సాధన కోసం అందరూ కృషి చేయాలని పట్టణ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్లు సభ్యులు ముద్ధం సుధాకర్ రెడ్డి, గూదె వెంకటేష్, సామల జస్వంత్ రెడ్డి, మున్సిపల్ మేనేజర్ వేణుగోపాల్,మేడ్చల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, నాయకులు కంఠం కృష్ణ రెడ్డి, కోడూరి దినేష్, తదితరులు పాల్గొన్నారు.



## గాంధీజీ ఆశయాలను ఆచరించాలి

### గ్రామ సర్పంచ్ కుమ్మరి సౌభాగ్యలక్ష్మి నాగప్ప

**కొడంగల్, అక్టోబర్ 02 (జనం సాక్షి):** కొడంగల్ మండలం అంగడి రాయిచూరు గ్రామపంచాయతీ ఆవరణలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కుమ్మరి సౌభాగ్యలక్ష్మి నాగప్ప గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ చేసిన పోరాటం, త్యాగాలు దేశ ప్రజలకు ఎప్పటికీ స్ఫూర్తిగా నిలుస్తాయని అన్నారు. గ్రామాభివృద్ధితో పాటు ప్రజల మధ్య ఐక్యత, సోదరభావం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుర్వ శ్యామమ్మ,పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి,గ్రామ పెద్దలు వార్డ్ మెంబర్ లు అంగన్వాడి టీచర్లు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో ఘనంగా మహాత్మగాంధీ జయంతి వేడుకలు



**రాజేంద్రనగర్,అక్టోబర్2(జనంసాక్షి) :** మణికొండ డివిజన్‌లో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు డివిజన్ అధ్యక్షుడు బుద్దోలు శ్రీరాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫ్లోర్ లీడర్ మాజీ కౌన్సిలర్ కొండకళ్ళ రామకృష్ణారెడ్డి, నాయకులు జి. శ్రవణ్, కార్యకర్తలు పాల్గొని గాంధీజీకి నివాళులర్పించారు. అనంతరం అక్టోబర్ 4న శంషాబాద్ గొల్లపల్లి క్రాస్‌రోడ్ వద్ద జరగనున్న బీసీ సింహగర్జన కార్యక్రమంపై మణికొండ సీనియర్ నాయకులు సమావేశమై చర్చించారు. ఈ కార్యక్రమానికి ప్రజల హాజరు, అవసరమైన సదుపాయాలు, ఏర్పాట్లపై సమీక్షించారు.

## గాంధీ మార్గం సమాజానికి స్ఫూర్తిదాయకం

### మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



**కొడంగల్, అక్టోబర్ 2 (జనం సాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. సత్యం, అహింస, శాంతి, సోదరభావం వంటి గాంధీజీ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని సూచించారు. సమాజంలో ఐక్యత, మానవత్వం పెంపొందించేందుకు గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ రెండవ వార్డ్ కౌన్సిలర్ వాణిశ్రీ మధుసూదన్ యాదవ్,పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బాపూఘాట్‌లో గాంధీజీకి ఘన నివాళులు

## పాల్గొన్న రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల, ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



**హైదరాబాద్ సిటీ, అక్టోబర్ 02 (జనం సాక్షి) :** జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి సంద ర్భంగా బాపూఘాట్‌లోని బాపు సమాధి వద్ద రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల, ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రు లు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మొహమ్మద్ అజహారుద్దీన్ తదితరులు పుష్పగు చ్ఛాలు ఉంచి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సుందరీకరించిన మహాత్మా గాంధీ డిజిటల్ మ్యూజియంను గవర్నర్, ముఖ్యమంత్రి ప్రారంభించి, మ్యూజియంలోని పలు ప్రాంతాలను సందర్శించారు. మ్యూజియం సుందరీకరణ కార్య క్రమాలను చేపట్టిన నిర్వాహకురాలు పిన్నమనేని రాజశ్రీని వారు అభినందించారు. అనంతరం గాంధీ మ్యూజియం హాల్‌లో నిర్వహించిన సర్వమత ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. తదుపరి మ్యూజి యం ఆవరణలోని బాపు విగ్రహానికి గవర్నర్, ముఖ్యమంత్రి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమా ర్ గౌడ్, మంత్రులు, ప్రభుత్వ విప్‌లు, ప్రజాప్రతినిధు లు పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు వి.హనుమంతరావు, ప్రభు త్వ విప్‌లు అద్దంకి దయాకర్, రామచంద్ర నాయక్, తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా బోర్డు వైస్ చైర్‌పర్సన్ గద్వాల విజయలక్ష్మి, ఎమ్మెల్యే నవీన్ యాదవ్, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, మాజీ ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, డీజీపీ సీవీ ఆనంద్, సీపీ సజ్జనార్, జీహెచ్ఎంసీ కమిష నర్ ఆర్.వి. కర్ణన్, పర్యాటక శాఖ ఎండీ క్రాంతి వల్లూరి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా, గోల్కొండ జోన్ డీసీపీ రాఘవేందర్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# చర్లపల్లి ఓపెన్ జైలులో ఘనంగా గాంధీ జయంతి

**ఖైదీలకు పండ్లు, వాటర్ బాటిళ్లు, టిఫిన్ బాక్సులు, కళ్లజోళ్ల పంపిణీ**



కాప్రా, అక్టోబర్ 2 (జనంసాక్షి) : మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని చర్లపల్లి ఓపెన్ జైలులో గాంధీ జయంతి కార్యక్రమాన్ని పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్, నవోదయ సంక్షేమ వేదిక, రెటినోవా ఫౌండేషన్, పద్మసాయి డెంటల్ క్లినిక్ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖైదీలకు పండ్లు, వాటర్ బాటిళ్లు, టిఫిన్ బాక్సులు, కళ్లజోళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఓపెన్ జైలు సూపరింటెండెంట్ భాస్కర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఖైదీల సంక్షేమం కోసం జైళ్ల శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మహాత్మా గాంధీ పోషించిన కీలక పాత్రతో పాటు, స్వాతంత్ర్య పోరాటంలో ఆయన అనుభవించిన జైలు జీవితాన్ని గుర్తుచేశారు. ఖైదీల అవసరాల కోసం గాంధీజీ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి పలు సౌకర్యాలు సాధించిన విషయాలను వివరించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ చనమోలు వరప్రసాద్, నవోదయ సంక్షేమ వేదిక అధ్యక్షురాలు శ్రీదేవి మాట్లాడుతూ శిక్షలు అనుభవించిన ఖైదీలు తమ జీవితాల్లో మార్పు తీసుకువచ్చి భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, క్రమశిక్షణ వంటి మార్గాలను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జైలర్ శ్రీనివాసరెడ్డి, రెటినోవా డైరెక్టర్ సునీల్ కుమార్, డెంటిస్ట్ డాక్టర్ దినేష్, డాక్టర్ అనిల్ కుమార్, వెల్నెస్ ప్రోగ్రాం ప్రతినిధి కుమారి, జైలు వెటర్నరీ డాక్టర్, ఎస్ఐ వెంకటరెడ్డి తదితరులు, ఖైదీలు పాల్గొన్నారు. ఎస్ఐ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాప్రాలో వాసవి మిత్రమండలి ఆధ్వర్యంలో ఘనంగా గాంధీ జయంతి



కాప్రా, అక్టోబర్ 2 (జనంసాక్షి) : జాతిపిత మహాత్మా గాంధీ 157 వ జయంతి పురస్కరించుకొని వాసవి మిత్రమండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆధ్వర్యంలో పెద్ది నాగరాజు గుప్తా అధ్యక్షతన కాప్రా మున్సిపల్ సర్కిల్ కార్యాలయంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి సభ్యులు అందరూ కలిసి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ స్వతంత్రం కోసం అహింసే మార్గమని ఎంచుకొని దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టిన మహనీయుడు మహాత్మా గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో రెబెల్లి శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి రాముని తిరుమలేష్ గుప్తా, కోశాధికారి గంప కృష్ణ గుప్తా, కార్యనిర్వాక కార్యదర్శి ఉపాధ్యక్షులు నంగునూరు అశోక్ గుప్తా, చెన్న చక్రపాణి గుప్త, ఏచూరి నాగేశ్వరరావు గుప్త కార్యదర్శులు బాచెల్లి నవీన్ గుప్తా చందా సంతోష్ గుప్తా బల్లి శ్రీధర్ గుప్తా సభ్యులు ఉప్పల శ్రీనివాస్ గుప్త,కోకల కృష్ణమూర్తి గుప్తా పొద్దుటూరి వెంకటేశ్వర్లు గుప్తా,యందూరి వెంకటేశ్వర్లు గుప్తా బెల్దే భగవాన్ గుప్తా పెద్ది శ్రీనివాస్ గుప్తా, రాజూరి జగదీష్ గుప్త, పెద్ది నవీన్ గుప్తా ,గజ్జల రమేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో గాంధీజీ, శాస్త్రీకి నివాళి



హైదరాబాద్ (జనంసాక్షి) : జాతిపిత మహాత్మా గాంధీ, భారత మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వహించారు. స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం, సత్యనిష్ఠ, త్యాగనిరతి నేటికీ ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయం. లాల్ బహదూర్ శాస్త్రి దేశానికి అందించిన విశిష్ట సేవలు, నిరాడంబర జీవనశైలి, దేశభక్తి భావితరాలకు స్ఫూర్తిదాయకము. దేశం కోసం తమ జీవితాలను అంకితం చేసిన ఈ మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్కై ఫౌండేషన్ అధ్యక్షుడు వై. సంజీవ కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ. పావని పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి నిధులు.పలు పనులకు ఆమోదం



ధారూర్ (జనంసాక్షి) : మండల పరిధిలోని అల్లాపూర్ గ్రామంలో గాంధీ జయంతిని పురస్కరించు కుని శుక్రవారం ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి వెంకటేష్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో గ్రామాభివృద్ధి పనులు,మంజూరైన నిధులు, మౌలిక సదుపాయాల కల్పనపై విస్తృతంగా చర్చించారు.గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం,గ్రామ పంచాయతీ భవనం,వీధి దీపాల ఏర్పాటు,ఎస్సీ కాలనీలో రోడ్ల నిర్మాణం తదితర అభివృద్ధి పనుల వివరాలను గ్రామసభలో ప్రస్తావించారు. అలాగే సామూహిక భవనాల నిర్మాణం,మురుగు కాలువల సౌకర్యం, పాఠశాలల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, పారిశుద్ధ్య నిర్వహణపై చర్చించారు.గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ విజయలక్ష్మి వెంకటేష్ తెలిపారు.గ్రామంలో పెండింగ్‌లో ఉన్న పనులను గుర్తించి, అవసరమైన నిధులు సమకూర్చి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని గ్రామసభలో నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్,వార్డు సభ్యులు,గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేందర్ రెడ్డి,గ్రామ పెద్దలు,యువత,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గడపకూ ప్రజా పలకరింపు

**8వ డివిజన్‌లో బీఆర్ఎస్ నేత భూక్యా అశోక్ ఆధ్వర్యంలో పర్యటన ● సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ**



ఖమ్మం (జనంసాక్షి) : ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చొరవ చూపడమే లక్ష్యంగా నగరంలోని 8వ డివిజన్ పరిధి గోపాలపురం ఎల్‌బీ నగర్-2లో శుక్రవారం 'ప్రతి గడపకు -- ప్రజా పలకరింపు' కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకుడు భూక్యా అశోక్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కాలనీలోని ఇంటింటికీ వెళ్లి స్థానికులతో మాట్లాడారు. వారు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకుని నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా భూక్యా అశోక్ మాట్లాడుతూ.. గతంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నియోజకవర్గంతో పాటు నగరంలో విస్తృతంగా పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారని గుర్తుచేశారు. ఉదయమే సైకిల్‌పై డివిజన్లలో కలియదిరుగుతూ అధికారులను అప్రమత్తం చేసి పారిశుద్ధ్యం, వీధిదీపాలు, సెంట్రల్ లైటింగ్, వాక్‌వేల వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిచ్చారని పేర్కొన్నారు. ఆయన బాటలోనే నడుస్తూ ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కాలనీలో పారిశుద్ధ్య నిర్వహణ సరిగా లేకపోవడంతో దోమలు పెరిగి జ్వరాల బారిన పడుతున్నామని స్థానికులు నాయకుల దృష్టికి తెచ్చారు. రోడ్లు, డ్రైనేజీలు, వీధిదీపాల సమస్యలను వివరించారు. ప్రజల విజ్ఞప్తులను నమోదు చేసుకున్న నాయకులు.. సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేలా చూస్తామని భరోసా ఇచ్చారు. తమ సమస్యలపై స్పందిస్తున్న నాయకులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉప్పల్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు





ఉప్పల్ (జనం సాక్షి): జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉప్పల్‌తో పాటు హబ్సీగూడ, చిలకనగర్, రామంతాపూర్, వెంకటరెడ్డినగర్ తదితర ప్రాంతాల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించి మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు. ఉప్పల్ వార్డు కార్యాలయ ఆవరణలో ఉప్పల్ డివిజన్ అధ్యక్షుడు ఈగ ఆంజనేయులు ముదిరాజ్ ఆధ్వర్యంలోవేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. హబ్సీగూడ, రామంతాపూర్ డివిజన్లలో కాంగ్రెస్ డివిజన్ కమిటీల ఆధ్వర్యంలో గాంధీ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. హబ్సీగూడ డివిజన్ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని మహాత్మా గాంధీకి నివాళులర్పించారు. రామంతాపూర్‌లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ సమీపంలో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. చిలకనగర్, వెంకటరెడ్డినగర్ ప్రాంతాల్లో కూడా గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు.





# చిన్నకోల్కందలో ఘనంగా, గాంధీ జయంతి వేడుకలు

## సర్పంచ్ బసెట్టి విశాల సంగమేశ్వర్

**మోమిన్ పేట అక్టోబర్ 2 (జనంసాక్షి) :** మోమినిపేట మండల పరిధిలోనిచిన్న కోల్కొంద గ్రామంలో గాంధీ జయంతి వేడుకలను గ్రామ సర్పంచ్, బసెట్టి విశాల, సంగమేశ్వర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం సర్పంచ్ గ్రామ సభ నిర్వహించి, గ్రామ అభివృద్ధి పై పలు అంశాలను చర్చించారు. వర్షపు నీటి సంరక్షణలో భాగంగా జలసిరి కార్యక్రమాలు చేపట్టి ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామచంద్రయ్య పంచాయతి కార్యదర్శి ఇందిర వార్డు సభ్యులు



గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 2( జనం సాక్షి) :** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో నిజాంపేట్ సర్కిల్‌లో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ, జాతిపిత మహాత్మా గాంధీ దేశ స్వాతంత్ర్యం కోసం అహింస, సత్యాగ్రహం, శాంతి మార్గాల్లో సాగించిన పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. గాంధీజీ కలలుగన్న సమానత్వం, సామాజిక న్యాయం, మతసామరస్యం, కులమతాలకు అతీతమైన ఐక్యతతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఆశి. యాదయ్య, పొన్నకంటి దస్తగిరి, యాదగిరి, మహేష్, సత్తమ్మ, సువర్ణ, శోభ, రజిత, వసంత, యాదమ్మ, రేణుక, లలిత, వరలక్ష్మి, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## దుండిగల్, షాపూర్ నగర్లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 2( జనం సాక్షి) :** సిపిఐ మండల కార్యదర్శి స్వామి అధ్యక్షత శుక్రవారం షాపూర్ నగర్లో ని హమాలీ అడ్డా వద్ద గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. అదే విధంగా దుండిగల్ గ్రామంలోని సిపిఐ కార్యాలయం వద్ద గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి సేవలను కొనియాడారు,వారు నడిచిన మార్గంలో నడవాలని దేశంలో శాంతి,అహింస హరిదవిల్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ దుండిగల్ మండల కార్యదర్శి స్వామి సహాయ కార్యదర్శులు మల్లేష్, హరినాథ్, వెంకటయ్య, సిద్ధప్ప, నాగయ్య లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## గాంధీ, శాస్త్రి జయంతి వేడుకల్లో ఘన నివాళులు

**హయత్ నగర్, అక్టోబర్ 2 (జనం సాక్షి) :** భారతీయ జనతా పార్టీ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మా గాంధీ జయంతి, మాజీ ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమంలో హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి, మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బందారి భాస్కర్, హైకోర్టు కాలనీ డివిజన్ అధ్యక్షులు మధుసూదన్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఇట్టబోయిన నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దేముల్‌లో ఘనంగా గాంధీ జయంతి



**పెద్దేముల్, అక్టోబర్ 2(జనంసాక్షి):** జాతిపిత మహాత్మా గాంధీ 157జయంతిని పురస్కరించుకుని పెద్దేముల్ మండల కేంద్రంలోని గాంధీజీ విగ్రహానికి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు,గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డి.వై. నర్సిములు, ఉపసర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు డి.వై. ప్రసాద్, కోట్ పల్లిమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాయిని నారాయణరెడ్డి,పంచాయతీ సెక్రెటరీ లాలప్ప,గ్రామ పెద్దలు జితేందర్ రెడ్డి, నల్ల ఎల్లారెడ్డి శ్రీనివాస్ రెడ్డి,రవిశంకర్, డివై నర్సింలు,ఆనందచారి, వై పూజ్,నర్సిములు,రంగయ్య,రాంరెడ్డి,వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## జై భారత్ జైహో ఆధ్వర్యంలో హిందూ-ముస్లిం సమైక్యతా ర్యాలీ

**హయత్ నగర్, అక్టోబర్ 2 (జనం సాక్షి) :** గాంధీ జయంతి సందర్భంగా జైభారత్--జైహో జంట నగరాల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ ఎల్బీనగర్‌లో హిందూ-ముస్లిం సమైక్యతా ర్యాలీ నిర్వహించారు. ఎల్బీనగర్‌లోని జైభారత్ కేంద్ర కార్యాలయం ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ భవన్ నుంచి కామినేని హాస్పిటల్ మీదుగా ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా జైభారత్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయవిహారం రమణమూర్తి మాట్లాడుతూ, ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఓటర్ల తొలగింపులో అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ర్యాలీలో హిందూ, ముస్లిం సమాజాలకు చెందినవారితో పాటు వివిధ మతాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. అలాగే హిందూ--ముస్లిం ఐక్యత, దేశ సమైక్యతను ప్రోత్సహించే నినాదాలు చేశారు. ర్యాలీ అనంతరం ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ వద్ద మహాత్మా గాంధీ విగ్రహానికి నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జైభారత్ జాతీయ కార్యదర్శులు లోకనాథ్, రజనీ, జె ఎం ఆర్ ఎఫ్ జాతీయ అధ్యక్షులు ఇనయాత్ అలీ బాక్రి, జైహో జాతీయ అధ్యక్షులు విజయ శంకర స్వామి, రాష్ట్ర అధ్యక్షులు దున్న లక్ష్మేశ్వర్, జైహో జంట నగరాల అధ్యక్షులు తేజ, జైహో-జైభారత్ రాష్ట్ర నాయకులు గణేష్, రాజు, శ్రీకాంత్, స్వాతి, సలీం, తెలంగాణ ముస్లిం హక్కుల పోరం అధ్యక్షురాలు షమీమ్ సుల్తానా, సామాజిక ఉద్యమకారిణి లుబ్నా షారావత్, కుల నిర్మూలన సంఘం నాయకులు కృష్ణ చంద్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఓటర్‌గా నమోదు చేసుకోండి

### న్యాయవాది పట్లోళ్ళ అమరేందర్ రెడ్డి



**మోమిన్ పేట అక్టోబర్ 2 ( జనం సాక్షి) :** హైదరాబాద్, రంగారెడ్డి మహబూబ్ నగర్ పట్టభద్రులైన, ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని ప్రముఖ న్యాయవాది పట్లోళ్ళ అమరేందర్ రెడ్డి ఒక గురువారం ప్రకటనలో తెలిపారు. 28 సెప్టెంబర్ 2026నాడు పట్టభద్రుల నియోజకవర్గ నోటిఫికేషన్ వచ్చిందని, అందులో భాగంగా అన్ని మండల రెవెన్యూ కార్యాలయ వద్ద ప్రచురించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ప్రతి పట్టభద్రుడు 31 జనవరి 2023 నాటికి పట్టభద్రుడై ఉంటే ఓటరుగా నమోదు చేసుకోవాలని చెప్పారు. అందుకు సంబంధించిన ఫారం 18 ద్వారా వ్యక్తి వివరాలు భర్తీ చేసి ఇవ్వాలని, డిగ్రీ సర్టిఫికెట్ పై గెజిటెడ్ సంతకం పెట్టి తమ సమీపంలోని తహశీల్దార్ కార్యాలయం లోదాఖలు చేయాల్సి ఉంటుందన్నారు. ఓటరుగా నమోదు చేసుకునేందుకు 06 నవంబర్ 2026 లోపు కార్యాలయంలో ఫారం అందజేయాలని అన్నారు.ఓటర్ గా నమోదు చేసుకునేందుకు ఫారం 18 తహశీల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని, ఎలాంటి సందేహాలు ఉన్న తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని అన్నారు. గతంలో ఓటరుగా ఉన్న గ్రాడ్యుయేట్స్ కూడా ఇప్పుడు తప్పక ఓటర్ గా నమోదు చేసుకోవాలని, పాత ఓటర్ జాబితాలో పేరు ఉన్న దానిని పరిగణలోకి తీసుకోవడం జరగదని చెప్పారు.కాబట్టి తప్పక మళ్లీ ఓటర్ గా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఓటర్ గా నమోదు చేసుకునేందుకు ఫారం 18 కు ఆధార్, ఓటర్ ఐడి కార్డు,డిగ్రీ సర్టిఫికెట్ గెజిటెడ్ సంతకంతో ఉండాలని తెలియజేశారు.ఒక వేళ కొందరు డిప్లమా చేస్తే డిగ్రీకి సమానంగా ఉండే ఈక్వాలిటీ సర్టిఫికెట్ వారి వారి యూనివర్సిటీ నుంచి పొంది, వాటిని ఫారం 18కు అటాచ్ చేసి ఇవ్వాలన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు గా నమోదు చేసుకోవాలని పట్లోళ్ల అమరేందర్ రెడ్డి కోరారు.

# తాండూరులో మహాత్మా గాంధీకి ఘన నివాళులు

**తాండూరు అక్టోబర్ 2(జనంసాక్షి)** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా తాండూర్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద గాంధీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకాలని పేర్కొన్నారు. సత్యం, అహింస, గ్రామ స్వరాజ్యం, మహిళలకు స్వేచ్ఛ, సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన స్వతంత్ర సమరయోధులను స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గాంధీ ఆశయాలతోనే తెలంగాణ ఉద్యమాన్ని



నడిపి రాష్ట్రాన్ని సాధించారని, ఆయన పాలనలో ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్, బీజేపీ విధానాలపై విమర్శలు గుప్పించారు. పార్టీలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, ప్రజల హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దీపా నర్సింహులు మాట్లాడుతూ, గాంధీ త్యాగం, సేవా భావం యువతకు మార్గదర్శకమని తెలిపారు. తాండూర్ భవిష్యత్తు కోసం శుభ్రమైన పాలన, సామాజిక సమానత్వం, ప్రజల సంక్షేమం దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. గాంధీ గారి మార్గంలో నడుస్తూ ప్రజల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు గాంధీ ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో శాంతి, సామరస్యాన్ని నెలకొల్పాలని కోరారు.




## ప్రజారోగ్యంలో ఫార్మసిస్టుల పాత్ర కీలకం : డా.పుట్ల శ్రీనివాస్

### మందుల సరైన వినియోగం, మోతాదు, భద్రతపై అవగాహన కల్పించాలి

**హైదరాబాద్, అక్టోబర్ 02 (జనంసాక్షి)** : ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టుల పాత్ర ఎంతో కీలకమని హైదరాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పుట్ల శ్రీనివాస్ అన్నారు. ప్రపంచ ఫార్మసిస్ట్స్ డే సందర్భంగా హైదరాబాద్ జిల్లా ఫార్మసీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, ఫార్మసిస్టులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డా.పుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ.. మందుల సరైన వినియోగం, నిర్ణీత మోతాదు, ఔషధ భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ఆరోగ్య పరిరక్షణలో ఫార్మసిస్టులు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రజలకు అవసరమైన ఆరోగ్య సమాచారాన్ని అందించడంలోనూ వారు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ఈ ఏడాది 'ఎంపవరింగ్ ఫార్మసిస్ట్స్ ఫర్ హెల్తియర్ ఫ్యూచర్స్' అనే థీమ్‌కు అనుగుణంగా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ఫార్మసిస్టుల సేవలు మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఫార్మసీ రంగం ప్రజారోగ్యానికి మరింత సమర్థవంతంగా సేవలందించాలని కోరుతూ, ఫార్మసీ అసోసియేషన్ నాయకులు, సభ్యులకు డా.పుట్ల శ్రీనివాస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కత్తి జనార్దన్, జిల్లా మాస్ మీడియా అధికారి జక్కుల రాములు, ఫార్మసీ నాయకులు సుదర్శన్ గౌడ్, జిల్లా ఫార్మసీ అసోసియేషన్ అధ్యక్షుడు పి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## భయపెడుతున్న వీధి కుక్కలు

### గ్రామాల్లో స్వైర విహారం

### కుక్కల బెరదను నివారించాలని విజ్ఞప్తి



**మర్పల్లి అక్టోబర్ 02 (జనంసాక్షి)** వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల పరిధిలోని గ్రామాలలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. పగలు రాత్రి అనే తేడా లేకుండా విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. దీంతో ప్రజలు భయంధాలను గురవుతున్నారు. ఒక గ్రామంలో వందల సంఖ్యలో కుక్కలు ఉన్నాయి. చాలా గ్రామాలలో గొర్రెలు, మేకలు, కోళ్లను చంపి తింటున్నాయి అంతేకాకుండా చాలామంది కుక్క కాటుకు గురవుతున్నారు. రాత్రివేళలో వీధుల్లో తిరుగుతూ అరుస్తుండడంతో నిద్ర పట్టని పరిస్థితులను ఎదుర్కొంటున్నామని మండల ప్రజలు వాపోతున్నారు. చిన్నారులను ఆడుకునేందుకు బయటకు పంపిద్దాం అంటేనే భయపడే పరిస్థితి ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా రోళ్లపై వెళ్తున్న వారిని వెంబడిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. రాత్రి పగలు తేడా లేకుండా బైక్ వెళ్లే వాహనదారులకు వెంబడించి కరిచిన సంఘటనలో మండలంలో ఎన్నో ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కుక్కల బెడదను నివారించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# గాంధీ ఆశయాల సాధనకు కృషి చేయాలి

**అల్వాల్, అక్టోబర్ 2 (జనంసాక్షి):** మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకుని అల్వాల్ సర్కిల్‌లో శుక్రవారం వివిధ రాజకీయ పార్టీలు, సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఎంజీ నగర్‌లోని గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి గాంధీజీ సేవలను స్మరించుకున్నారు. సత్యం, అహింస, సత్యాగ్రహ మార్గాల్లో ఆయన సాగించిన పోరాటాన్ని వక్తలు గుర్తుచేశారు. తెలంగాణ జన సమితి ఆధ్వర్యంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి ఏర్పుల దయాకర్ మాట్లాడుతూ.. బ్రిటిష్ పాలనలో భారతీయులు ఎదుర్కొన్న వివక్షను గుర్తించిన గాంధీజీ స్వదేశానికి తిరిగి వచ్చి స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని అన్నారు. సత్యం, అహింస, సత్యాగ్రహాల ద్వారా దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు జీవితాంతం పోరాడారని పేర్కొన్నారు. జె.రవికుమార్, భాష సురేష్‌కుమార్, ప్రభునాథ్, నరసింహ, మనోజ్‌కుమార్, బన్నీ, నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో మల్కాజిగిరి నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి తోట లక్ష్మీకాంత్‌రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షుడు శేఖరన్ ఆధ్వర్యంలో ఎంజీ నగర్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, సీనియర్ నాయకులు బొబ్బిలి సురేందర్‌రెడ్డి, లడ్డు రెడ్డి, దిడ్ల స్వామి, శ్రీశైలం యాదవ్, సూర్యకిరణ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్ సబితా అనిల్‌కిషోర్ ఆధ్వర్యంలో





జేఏసీ ప్రాంగణంలో గాంధీజీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. నాయకులు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనిల్‌కిషోర్‌గౌడ్, సురేందర్‌రెడ్డి, భాస్కర్, ప్రకాష్‌గౌడ్, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు డోలి రమేష్ ఆధ్వర్యంలో ఎంజీ నగర్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నర్ల సురేష్, పవన్‌కుమార్, డప్పు రాజు, జావేద్, సతీష్, మధుసూదన్‌రెడ్డి, సత్యనారాయణ, హరిత ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు మంచాల రవీందర్ నేతృత్వంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎం.సత్యనారాయణ, నాగేష్, రాగి రమేష్, అశోక్, సత్యం, డోలి రమేష్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వం నిర్మాణం చేసిన భవనాలు.. నిరుపయోగంగా రైతు వేదికలు



**బంట్వారం అక్టోబర్ 02 జనంసాక్షి** : గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ప్రభుత్వం నిర్మించిన రైతు వేదికలను నేటి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఇది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యమని మైనార్టీ హక్కుల సమితి నాయకుడు ఎండీ ఖదీర్ పాషా ఆరోపించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మండలంలో సుమారు 20వేల ఎకరాల వ్యవసాయా భూమి ఉందని, ఇందుకుగాను నాలుగు క్లస్టర్లు, నలుగురు ఏఈవోలు ఉండాల్సిన చోట రెండు క్లస్టర్లు, రెండు ఏఈవో పోస్టింగ్లు ఇచ్చారన్నారు. ఇందులో ఒక ఏఈవో మాత్రమే పని చేస్తుం డడంతో వ్యవసాయానికి సంబంధించిన కార్యకలాపాలు రైతు లకు అందించడంలో అలస్యమైతుందని వాపోయారు. బంట్వారం, తొరు మామిడి క్లస్టర్లు ఉండగా, తొరుమామిడి క్లస్టర్లోని రైతు వేదిక ఎవరు లేని అనాథగా మారిందన్నారు. ఏ ఒక్క అధికారి ఇక్కడికి రాక పోవ డంతో ముళ్లపొదలు పెరిగి, పాడుబడిన బంగ్లాల మారిందని ఎద్దేవ చేశారు. కనీసంగా రైతులకు సేవలందించేందు రైతు వేదికలో తాళం తీసే దిక్కులేకుండా అయిందన్నారు. ఎలాంటి సౌకర్యాలు లేకుండా మారడం చూస్తే ఈ ప్రభుత్వం రైతులకు ఎలాంటి సేవలు అందిస్తుం దనేది అర్థమైతుందని దుయ్యబట్టారు. ఇప్పటికైనా రైతు ప్రభుత్వమని చెప్పుకొనే ఈ ప్రభుత్వం మండలానికి అవసరమైన మేరకు నాలుగు క్లస్టర్లుగా విభజించి, నలురుగు ఏఈవోలను నియమిం చాలని ఆయన డిమాండ్ చేశారు. నాలుగు క్లస్టర్ల పని ఒక్కరు చేయా లన్న అధికారులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురైతున్నారని, ఇది గమ నించి ముగ్గురు ఏఈ వోలను నియమించాలని ఆయన కోరారు.

# మొక్కజొన్న రైతుకు మంచి రోజులు!

### క్వింటాలు రూ.2,450-2,600 దాకా ధర

### రాష్ట్రంలో 5.93 లక్షల ఎకరాల్లో మక్కల సాగు

### పౌల్ట్రీ, పారిశ్రామిక అవసరాలతో డిమాండ్

**బంట్వారం అక్టోబరు 2(జనం సాక్షి)** : వికారాబాద్ జిల్లా రాష్ట్రంలో మొక్కజొన్న రైతులకు మంచి రోజుల వచ్చాయి. ప్రస్తుత సీజన్లో మద్దతు ధరను మించి మక్కల రేటు పలుకుతుండడంతో రైతుల్లో సంతోషం వ్యక్తమవుతోంది. క్వింటాల్ మొక్కజొన్నకు మద్దతు ధర రూ.2,410 ఉండగా.. వ్యాపారులు అంతకన్నా ఎక్కువ ధర చెల్లిస్తున్నారు. వికారాబాద్ జిల్లాలో వీర్లపల్లి గ్రామంలో పలువురు వ్యాపారులు కల్లాల వద్దకే వచ్చి మొక్కజొన్నకు క్వింటాల్కు రూ.2,450 నుంచి రూ.2,600 ధర చెల్లించి కొంటున్నారు. వ్యవసాయ శాఖ గణాంకాల ప్రకారం గత ఏడాది వానాకాలం సీజన్లో రాష్ట్ర వ్యాప్తంగా 6.44 లక్షల ఎకరాల్లో మొక్క జొన్న సాగు అయింది. ఎల్నినో ప్రభావంతో ఈ సారి సుమారుగా 5.93 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. వికారాబాద్ జిల్లాలో 38,910 ఎక రాల్లో సాగు చేయగా, ఎకరాకు సగటున 30 క్వింటాళ్ల దిగు బడి వచ్చే అవకాశం ఉన్నట్లు అంచనాలున్నాయి. పౌల్ట్రీ పరి శ్రమ, పశు దాణా, పారిశ్రామిక అవసరాలకు మక్కను అధి



కంగా వినియోగిస్తుండడంతో డిమాండ్ పెరిగింది. మరోవైపు, వచ్చే యాసంగి సీజన్లో క్రాప్ హాలిడే ఉంటుందన్న చర్చ కూడా ధర పెరగడానికి కారణమైందని రైతులు భావిస్తు న్నారు. దీనికి అనుగుణంగానే ప్రైవేటు వ్యాపారులు పోటాపో టీగా అధిక ధరకు కల్లాల్లోనే మక్కలు కొంటున్నారు. ఒక వైపు దిగుబడులు బాగుండడం, మంచి ధర లభిస్తుండడంతో రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.



**300 క్వింటాళ్లు విక్రయించా**

వానాకాలం సీజన్లో పది ఎక రాల్లో మొక్కజొన్న సాగు ప్రారం భించా. ఎకరాకు 30 క్వింటాళ్ల చొప్పున దిగుబడి వచ్చింది. ప్రస్తుతం పంట కోత పూర్తవడంతో వీర్లపల్లి కావలి అమృతమ్మ వ్యాపారికి కల్లంలోనే అమ్మేశా. సుమారు 300 క్వింటాళ్ల మొక్కజొన్నను రూ.2,450 చొప్పున విక్రయించారు.